# ముగ్గురు గంజాయి విక్రేతలు అరెస్ట్

**- 2 కేజీలు గంజాయి, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం**



ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 31, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణం, ప్రభుత్వ ఆసుపత్రి వెనక, నారాయణ స్కూలు వద్ద ముగ్గురు గంజాయి విక్రేతలను అరెస్టు చేసినట్లు ఏఎస్పీ ప్రేరణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. విశాఖ జిల్లా రోలుగుఉంట మండల, బుచ్చంపేట గ్రామానికి చెందిన జిగిరెడ్డి గారి నాయుడు, ఖాజీపేట మండలం బి.కొత్తకోట గ్రామానికి చెందిన జంబు రమేష్, ఎర్రగుంట్ల మండలం శాంతినగర్‌కు చెందిన సయ్యద్ లాలు అనే ముగ్గురు గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడులు నిర్వహించి వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు వారి వద్ద నుంచి 2 కేజీల గంజాయి, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరు గతంలో కూడా గంజాయి వ్యాపారం చేస్తూ ఉన్నట్లు వెల్లడైందన్నారు. వారిపై గంజాయి కేసులు కూడా నమోదయ్యాయని తెలిపారు. ఎవరైనా గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 01 నవంబర్ 2022


## జాతి సమైఖ్యత ప్రతి ఒక్కరి భాధ్యత - ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి టౌన్.అక్టోబర్ 31 ప్రభాతవార్త

జాతీ సమైఖ్యత ప్రతి ఒక్కరి బాధ్యత అని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నవభారత నిర్మాత, దార్శికనేత సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్బంగా సోమవారం రాయచోటి పట్టణంలో సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వల్లభాయి పటేల్ స్వాతంత్ర్యానంతరం దేశంలోని వందలాది సంస్థానాలు ఒకటిగా విలీనం కావడానికి గట్టిగా కృషి చేసి సఫలుడయిన వీరుడన్నారు. ప్రాంతీయ విభేదాలు సృష్టించి ప్రజల మధ్య ఐక్యతను చెడగొట్టి, స్వార్ధ పూరిత కుట్రలను తిప్పికొట్టడమే ఆ దేశ భక్తుడికి మనమందించే నిజమయిన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లు ఫయాజ్ బాష, ఫయాజుర్ రెహమాన్, మున్సిపల్ కమీషనర్ రాంబాబు, కొలిమి ఛాన్‌బాష, జాకీర్, ఫయాజ్ అహమ్మద్, అల్తాఫ్, గౌస్ ఖాన్, మున్సిపల్ ఆర్ఐ మల్లిఖార్జున, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీ ంద్ర యాదవ్, జయన్ననాయక్, భాస్కర్, నవరంగ్ నిస్సార్, ఆనందరెడ్డి, అజ్మతుల్లా ఖాన్, రియాజుర్ రెహమాన్, కొత్తపల్లె ఇంతియాజ్, ఏవి రమణ పాల్గొన్నారు.

# కడప నగరాన్ని యుద్ద ప్రాతిపదికన సుందరంగా తీర్చిదిద్దుతాం

## తాగునీరు, పరిశుభ్రత, పారిశుద్దానికి అధిక ప్రాధాన్యత

## ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, నగర మేయర్ సురేష్ బాబు



**కడప, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కడప నగరాన్ని యుద్ద ప్రాతికపదిన పనులు చేపట్టి అతి సుందరంగా తీర్చిదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష, నగర మేయర్ కె. సురేష్ బాబులు సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర మేయర్ కె. సురేష్ బాబు అధ్యక్షతన నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం (జనరల్ బాడీ) జరిగింది. ఈ సమావేశానికి స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, కమలాపురం శాసనసభ్యులు పి రవీంద్రనాథ్ రెడ్డి లు ఆహ్వానితులుగా హాజరు కాగా... మున్సిపల్ కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష సభను ఉద్దేశించి మాట్లాడుతూ కడప నగరాన్ని యుద్ద ప్రాతిపదిన నగర అభివృద్ధి, సుందరీకరణ లో భాగంగా పారిశుద్ధ్యం, స్వచ్ఛతకు అతి ప్రాధాన్యత నిచ్చి కడప నగరాన్ని ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన సుందర నగరంగా తీర్చి దిద్దుతామన్నారు. ఏమాత్రం ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా రోడ్ల విస్తరణను చేపడతామన్నారు. పేద వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. చెత్త పన్ను ( క్లాప్ కార్యక్రమం), ట్రేడ్ లైసెన్స్, ఆక్యూ ఎన్సి సర్టిఫికెట్ తదితర అంశాలపై సుదీర్ఘ చర్చను చేసి ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే క్లాప్ కార్యక్రమం (ఇంటింటి చెత్త సేకరణ) పై ప్రభుత్వానికి మరిన్ని నా కొరకు లేఖను పంపి స్వయంగా ఉన్నత అధికారులతో మాట్లాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని, సదరు అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేసి చైతన్యవంతులను చేయడం జరుగుతుందని అన్నారు. కడప నగర మేయర్ కె. బాబు మాట్లాడుతూ నగరంలో త్రాగునీరు, పరిశుభ్రత, పారిశుద్ధ్యం తోపాటు నగర సుందరీకరణకు కూడా అధిక ప్రాధాన్యతనిచ్చి యుద్ధప్రాధికపడిన పనులు చేపడతామన్నారు. ఇంటింటి చెత్త సేకరణ పై ఆయా డివిజన్ కార్పొరేటర్లు ఎదురైన సమస్యలను నిర్దిష్ట ప్రణాళికతో చర్యలు చేపట్టి సానుకూలత వాతావరణాన్ని సమకూరుస్తామన్నారు. కమలాపురం శాసనసభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి నగరాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. క్లాప్ కార్యక్రమం (ఇంటింటి చెత్త సేకరణ) పై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పెద్ద పెద్ద వ్యాపారస్తులు సకాలంలో పన్నులు చెల్లించడం లేదని వారిపై చర్యలు తీసుకొని నియంత్రించాలని కార్పొరేటర్ మక్బుల్ భాష తెలిపారు. నగరంలోని అన్ని నీటి ట్యాంకులను శుభ్రపరచేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ రజియా సుల్తాన్ కోరారు.నగరంలో పలు ప్రాంతాలలో నీటి సమస్య ఉందని వెంటనే మోటార్లు ఏర్పాటు చేసి సకాలంలో నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సూర్యనారాయణ కోరారు.తొలుత జాతీయ గీతాలాపన చేసి, "ఏక్తా దివాస్" (సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి) పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయి పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని జాతి సమైఖ్యతకు ప్రతి ఒక్కరు పాటు పడాలి

## కలెక్టర్ గిరీషా పిఎస్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు



రాయచోటి.అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లబాయ్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని జాతి సమైఖ్యతకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని పోలీస్ పేరేడ్ మైదానంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి మరియు రాష్ట్రీయ ఏక్తా దివాస్ పురస్కరించుకుని దేశ సమగ్రతకు, ఐఖ్యతకు కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ ఏకీకరణకు కృషి చేసిన మహనీయ వ్యక్తి సర్దార్ వల్లభాయి పటేల్ అని, ఆయన జయంతిని పురష్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామని అన్నారు. దేశ సమగ్రతకు, ఐఖ్యతకు కృషి చేసిన మహనీయ వ్యక్తి సర్దార్ వల్లభాయి పటేల్ అని, ఆయనను స్పూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్వతంత్రంగా ఉన్న సంస్థానాలన్నింటిని దేశంలో విలీనం చేసిన సుస్థిర దేశంగా తయారు చేయడంలో సర్దార్ వల్లభాయి పటేల్ కీలక పాత్ర పోషించారన్నారు. ఐఖ్యత అనేది ప్రతి ఒక్కరు పాటించాల్సి ఉందని ఆయన సూ చించారు. ప్రతి ఒక్క రూ వాళ్ల వాళ్ల స్థాయిలో దైశా భివృ ద్ధికి, జాతీయ సమై ఖ్యతకు తన వంతు తోడ్పాటును అందిం చాలన్నా రు. విద్యార్థులందరూ కూడా దేశం మనకే మిచ్చిందని కాకుండా దేశానికి మనం ఏం చేయాలనే ఆలోచనలో ప్రతి ఒక్కరూ ఉండాల న్నారు. అందరూ కూడా భారతదేశాన్ని అభివృద్ధి పైన నడిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మనకున్న భాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తే సమాజ భద్రత, అభివృద్ధికి ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్ జాతీయ సమైఖ్యతా ప్రతిజ్ఞ అందరి చేత చేయించారు. తదుపరి జాయతీ సమైఖ్యతా పరుగును కలెక్టర్ ఎస్పీలు జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ పేరేడ్ మైదానం నుంచి లక్కిరెడ్డిపల్లె సర్కిల్ వరకు అక్కడి నుంచి మళ్లీ పోలీస్ పేరేడ్ మైదానం వరకు ఏక్తా రన్ (రన్ ఫర్ యూనిటి) కొనసాగింది. ఈ పరుగులో కలెక్టర్, ఎస్పీ పాల్గొన్నారు. ఏక్తా రన్ పరుగులో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో వచ్చిన వారికి కలెక్టర్, ఎస్పీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, డిఎస్పీలు,పోలీస్‌లు పాల్గొన్నారు. జాతీయ సమైఖ్యతా పరుగులో పోలీస్ సిబ్బంది, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత, ఐక్యతకు కృషి చేసిన సర్ధార్ వల్లభాయ్ పటేల్

**- జాతీయ సమైక్యత పరుగును జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ**



కడప క్రైం, అక్టోబరు 31, ప్రభాతవార్త:

దేశ సమగ్రతను కాపాడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన సంకల్పాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ అన్నారు. సోమవారం ఉదయం నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ రన్ ఫర్ యూనిట్ పరుగును జెండా ఊపి ప్రారంభించారు. స్వయంగా పరుగులో పాల్గొని యువతలో, సిబ్బందితో ఉత్సాహం నింపారు. భారతదేశాన్ని ఏకీకరణ చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా పండగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ఏక్తా దివస్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించుకునే నేపథ్యం వివరించారు. పటేల్ హోం మంత్రి స్థానంలో బాగా కృషి చేశారని వివరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర ఎంతో కీలకమన్నారు. 1991లో భారత రత్న బిరుదు ఇచ్చి భారత దేశం సత్కరించిందని గుర్తు చేశారు. పటేల్ సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత, ప్రజలు మసులుకోవాలన్నారు. అక్టోబరు 31ని ఐక్యతా దినంగా జరుపుకుంటున్నామన్నారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి స్వయంగా అంకితమవుదామని అంతేకాక ఈ సందేశాన్ని తోటి వారం దరిలో విస్తరించేలా గట్టిగా కృషి చేయాలన్నారు. ఈ పరుగు పోలీసు పరేడ్ గ్రౌండ్ నుంచి కోటిరెడ్డి సర్కిల్, ఎస్పీ బంగ్లా, రాజారెడ్డివీధి, కోఆపరేటివ్ కాలనీ, అన్నమయ్య సర్కిల్, కృష్ణా సర్కిల్, ఓల్డ్ రిమ్స్ సర్కిల్ మీదుగా పోలీసు పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది.

**విజేతలు.. : ఓపెన్ టు ఆల్ విభాగం**

అరవింద్ – వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్, కె.మల్లికార్జున– వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్, హరికృష్ణ – లక్ష్య అకాడమి

**పోలీసు విభాగంలో విజేతలు..**

బి.రవీంద్ర నాయక్ (ఏఆర్‌పీసీ 3099), ఎం.సుబ్రమణ్యం (పీసీ 2617).

**బాలికల విభాగంలో విజేతలు :**

కె.వేదవర్షిణి, బి.రాజేశ్వరిలు నిలిచారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి, కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, ఏఆర్ డీఎస్పీ రమణయ్య, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ సుధాకర్, కడప వన్‌టౌన్ సీఐ నాగరాజు, రూరల్ సీఐ శ్రీరాం శ్రీనివాస్, ఒంటిమిట్ట సీఐ రాజా ప్రభాకర్, ఆర్ఐలు శ్రీనివాసులు, మహబూబ్‌బాషా, జార్జ్, వీరేష్, సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్సైలు, నగరంలోని ఎస్సైలు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీసు సిబ్బంది, స్పోర్ట్స్ స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం

**-ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి.అక్టోబర్ 31 ప్రభాతవార్త

జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి మున్సిపాలిటీలోని 8వ వార్డు 5వ సచివాలయం పరిధిలోని పలు వీధులలో గడప గడప కార్యక్రమంను ప్రారంభించారు. ప్రతి గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని, మరింత మెరుగైన పాలన సాగించేందుకు, ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి సత్వర పరిష్కారానికి ఈ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలను సీఎం జగన్ అందిస్తున్నారన్నారు. మరింత మెరుగ్గా పాలన అందిస్తామని ఇందుకు ప్రజలు సహకారం, సూచనలు, సలహాలు అందివ్వాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు ఫయాజ్‌బాష, ఫయాజుర్ రెహ్మాన్, స్థానిక కౌన్సిలర్‌లు కొలిమి చాన్‌బాష, మాజీ కౌన్సిలర్ షామిదా, కో ఆప్షన్ సభ్యులు ఆసీఫ్ అలీఖాన్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్న జగన్ ప్రభుత్వం

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి**



కడప కార్పొరేషన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన పాలన కొనసాగిస్తున్నారని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి విమర్శించారు. రాష్ట్రం రంగాల్లో విఫలం చెందిందన్నారు. అమరావతి రాజధాని కోసం తమ భూములను త్యాగం చేసిన రైతులను అవమానం పరచడమే కాక, వారిపై దాడులు చేయడం దారుణమన్నారు. సోమవారం తన సొంత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలలో ఆయన మాట్లాడుతూ విశాకపట్నంలో రాజధాని ఏర్పాటు చేస్తే రాయలసీమలోని వైసిపి ఎమ్మెల్యేలు అందుకు అంగీకరిస్తారని అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్లు గడిచిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. రాయలసీమ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలులో హైకోర్టు ఎందుకు పెట్టలేకపోయారని దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కర్నూల్‌లో హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాయలసీమకు ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి కడప పర్యటనలు శిలాఫలకాలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. కడప స్టీల్ ప్లాంట్‌కు ఎంత మేరకు బడ్జెట్ కేటాయించారు. ఎంతవరకు పనులు జరిగాయో ప్రజలకు వివరించాలన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజల అభిప్రాయం మేరకు నడుచుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ఎక్కడుంటే అక్కడ రాజధాని అనడం విడ్డూరమన్నారు. కేంద్రం చొరవ తీసుకొని మూడు రాజధానుల ప్రతిపాదనను అడ్డుకట్ట వేయాలని కోరారు.

## తంబళ్లపల్లె చౌకబియ్యం గోల్‌మాల్‌పై మరో పిడుగు

**- నమ్మి నిండా మునిగిన స్టోర్ డీలర్లు - డీడీలు చెల్లించినా సరుకు లేదు**

తంబళ్లపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని పౌరసరఫరాల గోడౌన్‌లో భారీ అక్రమాలు చోటు చేసుకుని రూ.4కోట్లు బియ్యం, నిత్యావసర సరుకులు గోల్‌మాల్ జరిగిన సంఘటన పాఠకులకు తెలిసిందే. పౌరసరఫరాల నిత్యావసర సరుకుల గోల్‌మాల్‌పై ఇప్పటికే కలెక్టర్ గిరీష ముగ్గురు సభ్యుల కమిటీ సీవిల్ సప్లయ్ డీఎం శ్రీనివాస్, డీఎస్ఓ రఘురాం, ఆర్డీవో మురళీతో విచారణకు ఆదేశించారు. ఈ తంతే అధికారులకు తలనొప్పిగా మారిందనుకుంటే ఇంతలోనే మరో పిడుగు లాంటి దిమ్మ తిరిగే వార్త దిగ్భ్రాంతికి గురి చేసింది. స్టోర్ డీలర్లకు నిత్యావసర సరుకుల పంపిణీలో వారి వద్ద నుంచి డీడీలు కట్టించుకొని సరుకులు పంపిణీ చేయకపోవడంతో డీలర్లు రేషన్ కార్డుదారులకు తిప్పుతున్నారు. తీరా జరిగింది ఏమిటంటే డీడీలు సొమ్ము మాయం చేసి డీలర్ల వద్ద నుంచి సరుకులు తీసుకున్నట్లు ఎంట్రీ వేయించుకున్నారు. దీంతో ఉన్న డబ్బు పోయి సరుకులు లేక నష్టపోయినట్లు కొందరు డీలర్లు సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ వెంకటరెడ్డికి ఫిర్యాదు చేశారు. తంబళ్లపల్లె మండలంలో సుమారు 20 మందికి పైగా ఇలా మోసపోయినట్లు తెలిసింది. ఒక్కొక్క అధికారులను నమ్మి సుమారు 20వేల నుంచి స్థాయికి తగినట్లు నష్టపోయినట్లు వాపోతున్నారు. భారీ బియ్యం స్కాం సోమవారం బయట పడడంతో స్టోర్ డీలర్లు లబోదిబోమంటున్నారు.

**కేంద్ర ఉచిత బియ్యం ఓ వరం**

సుమారు ఏడాదిన్నరగా కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యం ఈ అక్రమార్కుల పాలిట ఓ వరంలా మారింది. తంబళ్లపల్లెకు రావాల్సిన ఉచిత బియ్యం, కోటా బియ్యం ఒకే మారు తరలిరావడంతో బియ్యంతో పాటు చక్కెర, కందిపప్పు, పామోలిన్ యథేచ్ఛగా అక్రమంగా తరలించడానికి మార్గం సుగమమైంది. ఈ ఉచిత బియ్యం చాటున అక్రమాలకు పాల్పడుతున్న అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యం నిలిపివేయడంతో ఉచ్చు బిగించింది. డీలర్లకు అడ్వాన్సు పేరుతో తరలించిన బియ్యం పంపిణీ జరిగిపోవడంతో లెక్కల్లో తేడా కొట్టింది. కొందరు అధికారులు కొన్ని చోట్ల చేసిన తనిఖీల్లో స్టాక్ లేకపోవడంతో డీలర్లు మేము పక్కాగా మోసపోయామని ఆలస్యంగా తెలుసుకున్నారు. గత కొంత కాలంగా ఉచిత బియ్యం అడ్డం పెట్టుకొని చేసిన ప్రయత్నం బట్టబయలు కావడంతో అధికారులు పావులు కలిపి పలు స్టోర్లలో సోదాలు చేసి బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు మూడు మాసాలుగా సక్రమంగా అందలేదనే విషయాన్ని గ్రహించినట్లు తెలిసింది. తంబళ్లపల్లె గోదాములో స్కాం జరిగిందని నిర్ధారించుకున్న అధికారులు దాడి చేసి గత శుక్రవారం నుంచి సోదాలు చేపట్టి రికార్డుల్లో ఉన్న స్టాకును గోదంలో ఉన్న స్టాకుకు పొంతన లేకపోవడంతో గోదామును సీజ్ చేసి ఆదివారం అధికారికంగా స్కాం వివరాలను విలేకరుల ముందుకు తెచ్చారు.

**నిత్యావసర సరుకుల పంపిణీకి భంగం వాటిల్లదు :**

ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ వెంకటరెడ్డి తంబళ్లపల్లె, పెద్దమండెం మండలాలకు సంబంధించి బియ్యం, రేషన్ సరుకుల పంపిణీ యథావిధిగా జరగడానికి చర్యలు తీసుకున్నామని ఇందుకు పీలేరు చెందిన గోడౌన్ డీటీ సుబ్రమణ్యంకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. నమ్మి మోసపోయిన డీలర్ల విషయమై ఆయన మాట్లాడుతూ గతంలో ఈ విషయం మా దృష్టికి రాలేదని నేడు సమస్య తీసుకొస్తున్నారని దీనిపై విచారణ జరుపుతామని విలేకరులకు తెలిపారు.

## రోడ్డు దాటాలంటే కాలు తడవాల్సిందే

**చిన్న వర్షం పడితే చాలు మోకాటిలోతు నీరు**

**కాలువలను తలపిస్తున్న బస్టాండు కూడలి**

**పాదచారులు, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు**



బస్టాండు కూడలిలో నిలిచిన వరదనీరు, నీళ్లల్లోనే రోడ్డు దాటుతున్న ప్రజలు

నందలూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని బస్టాండు కూడలి నందు చిన్న వర్షం పడితేచాలు రోడ్డు నిండా నీటితో మునిగిపోతుంది. కారణాలు అనేకం ఉన్నప్పటికి బసు ్స దిగి రోడ్డు దాటాలంటే కాలు తడవకుండా గ్రామాల్లోకి అడుగు పెట్టలేని దుస్థితి. కర్ణుని చావుకు వంద కారణాలన్నట్లుగా తయారైంది మండల పరిస్థితి. అరవపల్లె నుండి బస్టాండు వరకు ఉన్న కాలువలు పూడ్చి అక్రమ కట్టడాలు నిర్మించడం ఒక ఎత్తు అయితే బస్టాండు నుండి వర్షపునీరు వెళ్లేందుకు దారిని మూసివేయడం మరో ఎత్తు. దీనిగురించి నాయకులు కాని, అధికారులు కాని ప్రధాన రహదారి గురించి ఏమి చేయలేని స్థితిలో ఉన్నారంటే సమస్య ఎంత జటిలంగా ఉందో అర్థమవుతోంది. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు రోడ్డు నిండా ఉన్న నీటిని చూసి రోడ్డు దాటడానికి అష్టకష్టాలు పడుతున్నారు. హైవే రోడ్డు పరిస్థితే ఇలా ఉంటే రోడ్లు భవనాలశాఖ అధికారులు ఏనాడు పట్టించుకొన్నా పాపాన పోలేదని స్థానిక ప్రజలు అంటున్నారు. చిన్న వర్షం కురిస్తే చాలు నీరు మోకాటి లోతు నిలబడడంతో ఇబ్బందులకు గురవుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి సొంత మండలంలోనే ఇలా ఉంటే అభివృద్ధి ఎలా ఉంటుందోనని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు, రోడ్లు భవనాలశాఖ అధికారులు మండలంలో పర్యటించిన దాఖలాలు లేవని, ప్రధాన రహదారిలోనే ఇలా ఉంటే గ్రామాల్లో రోడ్ల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అధికారులు ప్రజల సమస్యలను గాలికొదిలేశారని, నాయకులు చెప్పే పనులు తప్ప ప్రజల గురించి ఆలోచించే అంత సమయం వారికి దొరకడం లేదని అంటున్నారు. గత యేడాది కురిసిన భారీ వర్షాలకు అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోవడంతో చాలా రోడ్లు అస్తవ్యస్థంగా మారిపోయాయి. నాడు జిల్లా అధికారులు మండలంలో పర్యటించి వీలైనంత త్వరలో పునరుద్ధరిస్తామని చెప్పడం జరిగింది. యేడాది కావస్తున్నప్పటికి రోడ్ల ససమస్యలు ఇంతవరకు అభివృద్ధికి నోచుకోలేదు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి ఎంతో గణనీయంగా జరుగుతుందని ముఖ్యమంత్రి చెబుతున్నప్పటికి అది ఎమ్మెల్యే సొంత మండలంలో లేకపోవడం దారుణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు ఎన్ని ఉన్నా సొంత మండలంపై ఎమ్మెల్యే చొరవ తీసుకొని రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని కాలువులను పునరుద్దరించి రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## హర హరా... మహాదేవా... శంభోశంకరా

**మొదటి కార్తీక సోమవారం శివాలయాలు కిటకిట**



రాజంపేట శివాలయంలో ఉజ్జయిని మహంకాళేశ్వరుడుగా శివయ్య, పర్వతవర్ధినిదేవి

రాజంపేట అర్బన్, అక్టోబరు 31 ప్రభాతవార్త

మొదటి కార్తీక సోమవారం సందర్భంగా శివనామస్మరణతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. చెయ్యేరునది ఒడ్డున ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం అత్తిరాలలో త్రేతేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. ఒకవైపు శివభక్తులు, మరోవైపు మాలధారణ చేసుకొనేందుకు వచ్చిన అయ్యప్ప భక్తులతో అత్తిరాల శివాలయం కిక్కిరిసిపోయింది. అలాగే గుండ్లూరు అగస్తీశ్వరస్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఒకవైపు కార్తీక నోములు, మరోవైపు చెయ్యేరునది జలాల్లో కార్తీక దీపాలను మహిళలు వదిలారు. చెయ్యేరునది భక్తులతో శోభాయమానంగా కనిపించింది. ఎంజిపురం శివాలయంలో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు భారీగా తరలివచ్చారు. తాళ్లపాకలో సిద్ధేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజంపేట పట్టణంలోని శివాలయం తెల్లవారుజామునుంచే మహిళా భక్తులతో కిక్కిరిసిపోయింది. రాత్రి కార్తీక దీపాలు పెట్టేందుకు మహిళలు పోటెత్తారు. కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు చోరగుడి గిరిధర్‌స్వామి ఉజ్జయిని మహంకాళేశ్వరునిగా రామలింగేశ్వరస్వామి శివలింగాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. మహంకాళేశ్వరునికి రుద్రాక్షలతో తీర్చిదిద్దారు. రాత్రి మహంకాళేశ్వరునికి ప్రత్యేక హారతి ఇచ్చారు. శివనామస్మరణతో రామలింగేశ్వరస్వామి ఆలయం మారుమ్రోగింది.

## జగనన్న ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

**ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా**



**కడప కార్పొరేషన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నగరంలోని ప్రతి గడప గడపకువెళ్లి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. సోమవారం నగరంలోని 14 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కె.బాబు ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ సచివాలయం-1 పరిధిలోని ప్రకాష్ నగర్ ఎ.టి.ఎం. వీధి, ఎన్టీఆర్ నగర్, చంద్రమౌళినగర్‌లలోని పలు ప్రాంతాలలో 56 వ రోజున "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 14 వ డివిజన్ కార్పొరేటర్ కె. బాబు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, వైకాపా నాయకులు అఫ్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, వైకాపా నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం జగనన్న లక్ష్యం : ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు అక్టోబర్ 31,

ప్రభాతవార్త

గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గ్రామంలోని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్థిక భరోసా కల్పించారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం గోపవరం పంచాయతీలోని ఆచారి కాలనీలో గంజి కుంట శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకు తిరిగి వార్డులో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గోపవరం సర్పంచ్ గద్దె మోష. ఉప సర్పంచ్ రాఘవేంద్రారెడ్డి, ఎంపీటీసీ ఓబయ్య ,భూసం రవి, రఘునాథరెడ్డి, గౌస్, రఘు, రమణ, సాయి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఏ గుర్రప్ప, భాష ,వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి వైసీపీ నాయకులు దేసు రామ్మోహన్ రెడ్డి, స్వప్న పెయింట్స్ సురేష్ , సచివాలయం సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు కార్యకర్తలు వార్డ్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాగేశ్వర కోనలో వైద్య శిబిరం



మైదుకూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాగసానిపల్లె సచివాలయం పరిధిలో లో నాగనాదేశ్వరస్వామి సన్నిధిలో వైద్యాధికారి డాక్టర్ జి. బాలకొండ్రాయుడు గారి ఆదేశాల మేరకు వైద్య శిభిరం ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలు అందించారు. నాగనాదేశ్వర కోనకు వచ్చే భక్తులకు ఏ విధమైన అనారోగ్యం కలిగిన కూడ వెంటనే వైద్య శిబిరం వద్దకు వచ్చి చికిత్స పొందాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి మాచనూరు రాఘవయ్య తెలియజేశారు. ఈ వారం నుండి 4 సోమవారం వారాలు ఈ వైద్య శిభిరం ఉంటుందని కోనకు వచ్చే భక్తులు వైద్య శిభిరం లో మందులు మాత్రలు ఉపయోగించుకోవాలని రాఘవయ్య తెలిపారు.కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి మాచనూరు రాఘవయ్య, సిహెచ్ఓ వెంకటసుబ్బమ్మ, ఆశా నోడల్ పర్సన్ అరుణకుమారి, సూపర్ వైజర్ కృష్ణప్రియ, హెల్త్ అసిస్టెంట్ విజయభాస్కర్ రావు, ఏయన్ యం రాధ, ఆశా కార్యకర్తలు పద్మావతీ, కౌసల్య, అనురాధ, జయలక్ష్మి,భక్తులు పాల్గొన్నారు.

### ఫ్యామిలి ఫిజిషియన్ కాన్సెప్ట్ విధానం

ఫ్యామిలి ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమను డాక్టర్ తస్లీమా ఫాతిమా ఆధ్వర్యంలో మిట్టమాను పల్లి సచివాలము నుందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 46 మంది రోగులకు సాదరణ చికిత్సలలు చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్ వాడి సూల్ పిల్లలను పరిక్షించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ చేయు అధికారి అయిన జిల్లా అదనపు ఆరోగ్య అధికారి డాక్టర్ ఖాదర్ వల్లి తనిఖీ చేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ ఫిజిషియన్ పర్యవేక్షులు కె. సుబ్బరాయుడు, సూపర్‌వైజర్ మంజుల, ఎఎన్ఎం చంద్రవతి, ఆశాలు నారాయణమ్మ, పద్మజ, వెంకటరమణమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మైదుకూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 103వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్కెట్ కూడలి నందు నంద్యాల రోడ్డులోని అమ్మవారి శాల ముందు రాయల్ కూడలి నందు మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర, ఏ.పి.ఆశా వర్కర్స్ యూనియన్ ఆఫీస్ దగ్గర, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర, విద్యుత్ ఏఈ కార్యాలయం దగ్గర నాయకులు జండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి శ్రీరాములు, నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్, ఎలక్ట్రికల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్.ఈశ్వరయ్య, ఆశా వర్కర్ సీనియర్ నాయకురాలు పి.వి. రమణమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.వి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఏఐటీయూసీ లాలా లజపతిరాయ్ అధ్యక్షతన 1920 అక్టోబర్ 31వ తేదీన ముంబై నగరంలో ఆవిర్భవించి కార్మికుల పక్షన ఎన్నో పోరాటలు చేసి కార్మిక హకులను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శశి, రమణ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుజాత, రత్నాలు ,అనురాధ ,సుబ్బమ్మ, ముంతాజ్, ఓబులేశ్వరి, బిడబ్ల్యూఎఫ్ నాయకులు రమణయ్య, కడప భాష, గంగయ్య రెడ్డి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఖాదర్, సుబ్బరాయుడు, కమాల్ భాష, లాల్ బాషా ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీన్, సునీల్ పాల్గొన్నారు.

## 8వ వార్డులో అభివృద్ధి పనులకు భూమి పూజ



ప్రొద్దుటూరు, అక్టోబర్ 31

ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 18 వ వార్డులో 20 లక్షలతో నాలుగు వీధులలో రోడ్లు కాలువలు నిర్మించేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు తో కలిసి ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి 18 వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రోడ్లు కాలువలు నిర్మించాలని వార్డు ప్రజలు తన దృష్టికి తేగా స్పందించిన ఆయన రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల ఏర్పాటు కోసం మంజూరు చేసిన 20 లక్షల నిధులతో పనులు ప్రారంభించామన్నారు ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ వెల్లాల మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యలను గుర్తించిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి 20 లక్షలు మంజూరు చేసి రోడ్లు కాలువలు ఏర్పాటుకు భూమి పూజ చేయడం సంతోషకరమన్నారు ఈ సందర్భంగా ఆయనకు వార్డు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల సాధనకై పోరుకు సిద్ధం కండి

### ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ పిలుపు



కడప ఏడురోడ్లు, అక్టోబరు 31,

ప్రభాతవార్త:

కార్మిక హక్కుల సాధన కోసం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన సమయం వచ్చిందని ఏఐటీయూసీ 103 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో వారు పిలుపునిచ్చారు. సోమవారం ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్తు భవన్ ముందు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్య క్షులు బండి రామలింగారెడ్డి మాట్లాడుతూ ఈ సంఘంలో ఎంతో గొప్ప ప్రముఖులు జాతీయ కార్యదర్శులుగా పని చేశారని వారిలో లాలాలజపతిరాయ్, చిత్‌రంజన్ దాస్, జవహర్‌లాల్‌నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, కేవీల్ మహేంద్ర, పీవీ గిరి, ఎస్ఎ డాంగే ఇంద్రజిత్ గుప్తా, ఏబీ బర్దన్, గురుదాస్ గుప్తా వంటి ఎందరో మహా నాయకులు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే దేశంలో అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏర్పడి కార్మికులకు ఉద్యోగ భద్రత, కార్మిక చట్టాలు, కార్మికుల శ్రతో లక్షల కోట్ల రూపాయలు ఆర్థిక వనరులు ఏర్పడ్డాయన్నారు. ప్రభుత్వ సంస్థలైన రైల్వే, ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, విద్యుత్తు వంటి రంగాలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ సంఘటిత అసంఘటిత రంగ కార్మికులను, ఉద్యోగులను రోడ్డు పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు అమలు చేసి ఓఅండ్ఎంకు ఉన్న అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ మేనేజ్‌మెంట్ తక్షణమే స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, దస్తగిరి, రామచంద్రారెడ్డి, పురుషోత్తంరెడ్డి, వెంకటేష్, శ్రీకాంత్, రాజ్, కులాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలి : నీలి శ్రీనివాసరావు



కడప ఏడురోడ్లు, అక్టోబరు 31,

ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం భారత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కడప నగరంలోని ఓల్డ్ రిమ్స్ సమీపంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శ్రేణులు నిర్వహించారు. ముందుగా పాత రిమ్స్ వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ బండి జకరయ్య, రాష్ట్ర నాయకులు మోపూరి వెంకటరమణారెడ్డి, చీకటి చార్లెస్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, రాష్ట్ర మైనార్టీ నేతలు ఆరీఫుల్లా, ఆలీఖాన్, రాష్ట్ర ఎస్సీ నేత మల్లెం విజయభాస్కర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోర్ల శ్రీనివాసులు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుళాయప్ప, రాష్ట్ర బీసీ నేత శ్రీనివాసులు, జిల్లా నేతలు ప్రసాద్‌గౌడ్, సాదిక్‌అలీ, ఓబులేసు, రసూల్, సాంబశివుడు, అరుణ, గౌరీ, నాగలక్ష్మి, సంతోషమ్మ, మల్లికా బేగం, ఆనంద్, వేణుగోపాల్, ఆసీఫ్, ఫిరోజ్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం వేడుకలు



కమలాపురం, అక్టోబరు 31,

ప్రభాతవార్త:

స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆంఆర్ఎం డిగ్రీ మరియు పీజీ కాలేజీలో సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలిసి కమలాపురం ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత కళాశాల ఆడిటోరియంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు సీవీ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశ సమైక్యతకు దృఢ సంకల్పంతో కృషి చేసిన మహనీయులు పటేల్ జయంతిని పురస్కరించుకొని ఈ జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకోవడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి.వినయ్ కుమార్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.వినోద్‌కుమార్, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తను పరామర్శించిన పుత్తా



పెండ్లిమర్రి, అక్టోబరు 31, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంం పగడాలపల్లె గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గుండ్లదుర్తి రామగంగిరెడ్డిని సోమవారం కమలాపురం టీడీపీ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి పరామర్శించారు. రామగంగిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వేలూరు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని రావడంతో ఆయన పరామర్శించారు. అలాగే మమ్ముసిద్దుపల్లె తెదేపా నాయకుడు పార్థసారథిరెడ్డి తండ్రి చెన్నారెడ్డి అనారోగ్య రీత్యా మరణించాడు. పార్థసారథిరెడ్డిని పుత్తా మమ్ముసిద్దుపల్లిలోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన మండల తెదేపా కన్వీనర్ పెద్ద గంగిరెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి కిశోర్‌రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలి

కమలాపురం, అక్టోబరు 31, ప్రభాతవార్త:

ప్రభుత్వం ద్వారా ఆధార్ కార్డు పొంది ఉన్నప్రతి ఒక్కరూ వారికి చెందిన ఆధార్ కార్డు అప్‌డేట్ చేయించుకోవాలని డీఎల్‌పీవో వెంకట సుబ్బయ్య అన్నారు. సోమవారం నగర పంచాయతీ పరిధిలోని 4వ గ్రామ సచివాలయంలో ఆధార్ కార్డు ప్రత్యేక మొబైల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఇందులో భాగంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలు ఆధార్ పొందిన కాలం పూర్తి కావడంతో వారందరూ వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా కళాశాల, పాఠశాల విద్యార్థులు నమోదు చేయించుకోవాలన్నారు. విద్యార్థుల చిరునామా, పుట్టినరోజు తదితర వివరాలు అప్‌టేడ్ చేసుకోవచ్చని ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శేషాచలపతి, మండల వైస్ ప్రెసిడెంట్ చెన్నకేశవరెడ్డి, గండి భాస్కర్, సచివాలయ కార్యదర్శి శివానందం తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



దువ్వూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త:

కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలసిన శ్రీ భీమలింగేశ్వర ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా శివాలయంలో అభిషేకాలు, పూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వమించారు. గుడిపాడు, చింతకుంట, దువ్వూరు-ప్రొద్దుటూరు శివాలయంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష



దువ్వూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త:

త్వరలో జరగబోయే రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలపై సోమవారం మండల వైకాపా నాయకులు చర్చించారు. స్తానిక తెలుగుగంగ బంగ్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా మైదుకూరు పట్టభద్రుల వైకాపా ఇన్‌ఛార్జి అడా ఛైర్మన్ గురుమోహన్, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైకాపా నాయకులతో చర్చించారు. 2018 ముందు పట్టభద్రులు అయిన వారందరినీ ఓటర్లుగా చేర్చేలా వైకాపా నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామయ్య, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల బిల్లులు వెంటనే చెల్లించాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 31, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా 3, 4 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న వసతి గృహాలు బిల్లులను వెంటనే చెల్లించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్‌లో స్పందనలో స్పెషల్ కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కడప విభాగ కన్వీనర్ మరియు రాష్ట్ర కార్యసమితి సభ్యులు కోదూరు మల్లికార్జున మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న హాస్టల్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్‌కు పక్క భవనాలు నిర్మించాలని పెంచిన ధరలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు మరియు కాస్మొటిక్ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చులకనగా విద్యార్థుల వసతిపై గృహాలపై అవలంభిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నిఖిల్, గంగులయ్య, వంశీ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్-1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 31, ప్రభాతవార్త:

ఎఫ్-1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి. పరీక్ష రోజు మాత్రమే ప్రశ్నాపత్రాలు పాఠశాలకు అందించాలని కడప డివిజనల్ విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం నగరంలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ ఆధ్వర్యంలో కడప మండల పరిధిలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి 1 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఫార్మేటీవ్ పరీక్షలను ఓఎంఆర్ షీట్ ద్వారా నిర్వహించడం జరుగుతఉందని తెలిపారు. ప్రతి రోజూ ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరును నమోదు చేయాలన్నారు. ఐఎంఎంఎస్ ద్వారా మధ్యాహ్న భోజనాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు టాయిలెట్ ఫొటోలను యాప్ ద్వారా నమోదు చేయాలని సూచించారు.

## పెద్ద దర్గాలో ప్రార్థనలు చేసిన వంగలపూడి అనిత. టీడీపీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు



కడప ఏడురోడ్లు, అక్టోబరు 31, ప్రభాతవార్త:

నగరంలోని పెద్ద దర్గాను దర్శించి ప్రత్యేక ప్రార్థనలు రాష్ట్ర తెదేపా మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, టీడీపీ ఇన్‌ఛార్జి వీఎస్ అమీర్‌బాబులు చేశారు. ఈ కార్యక్రమంలో జలతోటి జయకుమార్, షేక్ ఇమ్రాన్, కొమ్మలపాటి కరిముల్లా, తెలుగు మహిళలు మురికినాటి సునీతా, జాన్సీ, పెయ్యల ప్రణవతి, వరదా పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపంచభూత లింగేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం



కడప కార్పొరేషన్, అక్టోబరు 31, ప్రభాతవార్త:

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సోమవారం కడప నగరంలోని అశోక్‌నగర్‌లో కొలువైన శ్రీపంచభూత లింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అసిస్టెంట్ టి.గోపీ బాబు, ఆలయ ధర్మకర్త వేణుగోపాల్‌లు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచార పరిషత్, మన గుడి కార్యక్రమంలో భాగంగా నవంబరు 7వ తేదీ వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రుద్రాభిషేకం, హరికథ, కార్తిక మాస విశిష్టతపై పండితుల చేత భజన, సత్యనారాయణ స్వామి వ్రతం, కార్తీక దీపోత్సవం నిర్వహిస్తామన్నారు. భక్తులు పాల్గొని స్వామిని దర్శించి తరించారు.

## ఎంబీసీ జిల్లా అధ్యక్షుడు పస్తం అంజికి సన్మానం



కడప కార్పొరేషన్, అక్టోబరు 31,

ప్రభాతవార్త:

మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన బేడా బుడగ జంగం జిల్లా నాయకులు, వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజిని సంఘాల నాయకులు కలిసి అభినందించారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు వినోద్, సాలోపు ఆచారి, తరచెంద్ర, తులసికుమార్, లక్ష్మయ్య, రాముడు మాట్లాడుతూ అంజి చేసిన సేవలను ప్రశంసించారు. బడుగు, బలహీన వర్గాల సమస్యల కోసం పాటుపడతారని పేర్కొన్నారు.

## తన వ్యాఖ్యలను సమర్థించుకునేందుకు పవన్ తంటాలు

### వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్



కడప కార్పొరేషన్, అక్టోబరు 31, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వంపై మంత్రులపై తాను చేసిన వ్యాఖ్యలను ప్రదర్శించిన హావభావాలను సమర్థించుకునేందుకు నానా తంటాలు పడుతున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. సోమవారం స్థానిక మారుతీనగర్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పు చూపడం తప్పు అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రశ్నించడం అవివేకమన్నారు. రాజకీయాల్లో విమర్శలు హుందాగా నిర్మాణాత్మకంగా ఉండాలని ఆయన హితవు పలికారు. మంత్రులపై చెప్పులు, రాళ్లు విసిరి దాడికి పాల్పడ్డారన్నారు. వీటిని పవన్ కళ్యాణ్ మాట మాత్రానికైనా ఖండించలేదన్నారు. అలాంటి అల్లరిమూకలు, ఆకతాయిలను అభినందిస్తూ జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో తీర్మాణం ఏయడం దారుణమన్నారు. పవన్ ప్రస్తుత రాజకీయాలకు పనికిరారని, ప్రజజా సమస్యల పరిష్కారానికి ఆయన పోరాటాలు చేయాలి తప్ప ప్రభుత్వాన్ని, మంత్రులను ఆవేశంతో తిట్టినంత మాత్రాన ఒనగూరే ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా ఆయన తన వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు.

## స్విస్ట్ ఇంజినీరింగ్ కాలేజీలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు



కడప కార్పొరేషన్, అక్టోబరు 31,

ప్రభాతవార్త:

నగరంలోని స్విస్ట్ ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కళాశాల ఆవరణలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.సి.రాజగోపాల్‌రెడ్డి పాల్గొని సర్దార్ వల్లభాయ్‌పటేల్‌కు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్ల భాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను, ఆయన గొప్పదనాన్ని వివరించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ పరమైన ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### తహసీల్దార్ పీర్‌మున్నీ



ఓబులవారిపల్లె, అక్టోబరు 31,

ప్రభాతవార్త:

మండలంలో రెవెన్యూపరమైన సమస్యలు ఎప్పటికప్పుడు వచ్చిన వినతులను పరిష్కరించి ప్రజా సమస్యల పరిష్కారానికి తమ దృష్టికి తీసుకురావాలని తహసీల్దారు పీర్‌మున్నీ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఆర్ఐలు, వీఆర్వోలు, గ్రామ సచివాలయ సిబ్బందితో రెవెన్యూ పరమైన సమస్యలపై చర్చించి పెండింగ్‌లో ఉన్న భూమి కొలతలు, ముటేషన్, ఆన్‌లైన్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లోపు రెవెన్యూ పరమైన సమస్యలు వినతుల ద్వారా వచ్చిన వాటిని నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలన్నారు కింది స్థాయి కొందరు పనులు చేయడం లేదని విమర్శలున్నాయని వాటిని అధిగమించాలని ప్రజల సమస్యల పట్ల పరిష్కార మార్గాలు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామమోహన్, ఆర్ఐలు సదానంద, రామమోహన్, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## అన్నదానం పుణ్యకార్యం



ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డు నందు శ్రీ విజయేశ్వరి వృద్ధాశ్రమం లో మాల మహానాడు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సోమవారం నాడు మహానాడు ఆధ్వర్యంలో అన్న ధానం కార్యక్రమము చేయడం జరిగినదని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జేస్టాది బాస్కర్ తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో మాలమహానాడు తరపున ముందంజలో ఉంటామని, కుల, మత ,వర్గలకంటే వ్యక్తి ,శక్తి ,సామర్థ్యలే గొప్పవని నమ్ముతామన్నారు. మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గూడెంచెరువు సంపత్ కుమార్ మాట్లడుతూ ఈలాంటి అన్నదాన కార్యక్రమం వృద్ధుల మధ్య జరుపుకోవడం ఆనంద పడాల్సిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు మదు, చింతల రాజేష్ ,మిట్టా సాగర్, పవన్, సన్న పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మాస ఉత్సవాలు

వల్లూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త:

వల్లూరు మండలంలోని వల్లూరు గ్రామ శివాలయంలో సోమవారం ఘనంగా కార్తీక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయమే స్వామి వారికి అబిషేకాలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో ప్రజలకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ప్రధాన అర్చకులు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. భక్తులందరూ స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని గుడి చుట్టూ ప్రదర్శనలు చేయించి మంగళ హారతులు ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు భక్తులు పాత్రులయ్యారు. అనంతరం భక్తులకు, ప్రజలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బస్సు ట్రాక్టర్ ఢీ : నలుగురికి గాయాలు




మైదుకూరు, అక్టోబర్ 31

ప్రభాతవార్త :

మైదుకూరు - కడప జాతీయ రహదారి పై ఉన్న భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో ఒక ఆర్టీసీ బస్సు - ట్రాక్టర్ ఢీకొనడంతో నలుగురికి గాయాలయ్యాయి. ఆగి ఉన్న ఇటుకల ట్రాక్టర్ ను ఢీకొన్న తెలంగాణకు సంభందించిన ఆర్టీసీ బస్సు ఆర్టీసీ బస్సులోని ఇరువురు డ్రైవర్లకు గాయాలు, మరో ఇద్దరు ప్రయాణికులకు గాయాలు. గాయపడిన వారిని 108అంబులెన్సు లో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాకిచ్చిన లేఅవుట్లు ప్రకారం ప్లాట్లు చూపండి

### - చెమ్ముమియాపేట వాసులు

కడప ఏడురోడ్లు, అక్టోబరు 31, ప్రభాతవార్త:

నగరంలోని చెమ్ముమియాపేట పరిధిలోని సర్వే నెంబరు 590లో మాకు కేటాయించిన లే అవుట్ ప్రకారం ప్లాట్లు చూపించాలని బాధితులు రామలక్షుమ్మ, సుహాసిని, శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఎటువంటి ఫలితం లేదన్నారు. అధికారులు స్పందించి తక్షణమే బాధితులమైన మాకు లే అవుట్‌లో ప్లాట్లు చూపించాలని కోరారు. 1994 నుంచి మేము పోరాటం చేయగా 2010లో 35 మందికి ప్లాట్లు కేటాయించడం జరిగిందన్నారు. గతంలో మా స్థలంఆలకు పక్కన లే అవుట్లు వేశారని అప్పట్లో ఆపార్టుమెంట్లు కట్టుకున్న వారు మా ప్లాట్లను వారి స్థలాలలో కలుపుకొన్నారని ఆవేదన వ్యక్తం చేవవారు. ఇప్పటికైనా మా లేఅవుట్లు ప్రకారం మాకు ప్లాట్లను చూపించాలని అధికారులను కోరారు.

## అర్జీదారులను పదే పదే కార్యాలయాలు చుట్టు తిప్పితే కఠిన చర్యలు

### -జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్



రాయచోటి.అక్టోబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో ప్రజా సమస్యల పరిష్కారవేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుములల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలు కూర్చి తమ సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమానికి వస్తుంటారన్నారు. అధికారులు బాధితుల సమస్యలు గుర్తించి వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 220 వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం



ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 31,

ప్రభాతవార్త:

103 సంవత్సరాల ఘన చరిత్ర కలిగి కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏసోబు మాట్లాడుతూ ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం ప్రజలందరికి స్వేచ్ఛ సమానత్వంతో పాటు కార్మిక వర్గాన్ని విముక్తి చేస్తూ మరో వైపు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రాంతీయ అధ్యక్షులు ఇసాక్, ప్రాంతీయ కార్యదర్శి జాన్‌రాజ్, ప్రాంతతీయ కోశాధికారి సుధాకర్, ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జునరావు, ప్రాంతీయ కార్యదర్శి శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొహమ్మద్ ప్రవక్త జీవితం ప్రపంచానికే ఆదర్శనీయం..

### - ఆస్థాన ఏ హుసేనియా పీఠాధిపతి



కడప ఏడురోడ్లు, అక్టోబరు 31,

ప్రభాతవార్త:

కడప నగరంలోని జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న రౌషన్ మునవ్వర్ మస్జీద్‌లో సీరతె ముస్తఫా సల్లెల్లాహు అలైహి వసల్లం కార్యక్రమాన్ని ఆస్థాన ఏ హుసేనియా పీఠాధిపతి, రౌషన్ మునవ్వర్ మస్జీద్ అమామ్ ఓ ఖతిబ్ సయ్యద్ మొహమ్మద్ షేహ్లద్ హుసేనీ సాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైల్వేకోడూరు నుంచి మత గురువు హజరత్ మౌలానా మౌల్వీ షకీల్ అహ్మద్ సాహెబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సభకు అధ్యక్షత వహించి మొహమ్మద్ ప్రవక్త జీవితం ప్రపంచానికే ఆదర్శనీయమ న్నారు. అలాగే అతిథి మాట్లాడుతూ మహా ప్రవక్త జీవిత విశేషాల గురించి పలు ఆధ్యాత్మిక సందేశాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రౌషన్ మస్జీద్ కమిటీ సభ్యు లు షంషీర్ ఖాన్, హాజీ రహ్మతుల్లా, షేక్ సర్దార్ హుసేన్, షేక్ మహబూబ్ షరీఫ్, ముస్లిం ప్రముఖులు, మౌల్వీలు, ముఫ్తీలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.


భారత ప్రభుత్వము
రోడ్డు రవాణా మరియు రాజమార్గాల మంత్రిత్వశాఖ
బహిరంగ ప్రకటన
[F.No.RW/NH-12037/1/2021-22/Annual Plan-AP(3D)]

## కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో బి.కెట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు

కడప,అక్టోబర్ 31 ప్రభాతవార్త :

2022-23 వ విద్యాసంస్థలానికి గాను కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం ప్రవేశం పొందిన విద్యార్థిని, విద్యార్థులకు 03.11.2022వ తేదీ నుండి తరగతులు ప్రారంభ మవుతాయని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వీ. ఎస్. ఎస్ .మూర్తి తెలిపారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my clint m/s shriram city union finance ltd, KADAPA2 branch issues the following notice to the Ge neral public my client intend to grant loan to smt.Thatha Suvarna Kumari W/o Satya Narayana all are residents of Door No,D.No. 1/260, Main Bazaar, Yerraguntla, YSR Kadapa District, Andhra Pradesh, by mortgages,sale agreements, cour attachments, court disputes, etc, shall be informed to the addresses mentioned below within 7days.from the date of this notice.otherwise matter objections will not bind on my clients in the regard

**SCHEDULE OF IMMOVABLE PROPERTY**

Y.S.R.Kadapa District, Proddatur Registration District, Kamalapuram Sub District, Yerraguntla Mandal, Yerraguntla Nagar Panchayat, Yerraguntla village accounts, Ward No.1, Proddatur Road Area, near D.No.1/292, Dry D.No.370/3, a total extent of Ac.1.09 cents and in it an extent of Ac.0.20 cents and in it an extent of Ac.0.05 cents or 242 sq.yards of vacant site, bounded on:-

East: Site of T.Sangeetha Lakshmi, West: Site of Sanepalli Sura Reddy, North: Site of Sanepalli Chennamma, South: Road, Within these, site admeasuring East to West 31.1 ft. or 9.5 mts, and North to South 70 ft. or 21.3 mts comprising a total extent of Ac.0.05 cents or 242 sq.yards of vacant site along with right of way and all easementary rights

ADVOCATE PRODDATUR, **G.PARAMESWARA KUMAR,** PRODDATUR

## బిసిల అభ్యున్నతికి కృషి చేస్తా

బోడెం రాజశేఖర్

మదనపల్లె, అక్టోబర్ 31 ప్రభాతవార్త :



బిసిల సామాజిక, రాజకీయ, ఆర్థిక ఎదుగుదలకు హితోదకంగా కృషి చేస్తానని బిసి హక్కుల పోరాట సమితి రాయలసీమ పోరాట సమితి వ్యవస్థాపకులు బోడెం రాజశేఖర్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో బోడెం రాజశేఖర్ చేతుల మీదుగా వర్కింగ్ ప్రెసిడెంట్ నియామక పత్రాన్ని మేకల విజయమోహన్ అందుకొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ బిసిలలో మంచి ఆదరణ, సేవాతత్వం కలిగిన మోహన్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నాకు బిసి హక్కుల పోరాట సమితి రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను నియమంచినందుకు బిసి హక్కుల పోరాట కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిసి హక్కులపోరాట సమితినాయకులు రామలింగ, రామచంద్ర, వైవి.శేఖర్‌నాయుడు, మణిశంకర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## బాడీ బిల్డర్ విజేతలు అబ్బాస్, నవాజ్‌లు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో జరిగిన బాడీ బిల్డర్ పోటీలలో మదనపల్లెకు చెందిన ఇద్దరు యువకులు సత్తాచాటారు. ఇటీవల మదనపల్లె పట్టణం కదిరిరోడ్డులో ఉన్న ఏఎంఆర్ ఎక్స్‌ట్రీమ్ ఫిట్నెస్ సెంటర్ ఛైర్మెన్ ఏ.రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో రెండు రోజుల కిందట రాయచోటిలో జరిగిన బాడీ బిల్డర్స్ పోటీలలో అబ్బాస్‌బాబు, నవాజ్‌బాషాలు సత్తా చాటారు. వీరికి రాయచోటిలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా చేతుల మీదుగా గోల్డ్‌షీల్డ్, సిల్వర్‌షీల్డ్‌ను అందుకొన్నట్లు తెలిపారు. ఈ పతకాలు సాధించిన వారిని సన్మానించారు.

## మర్రికుంటపల్లెలో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి

కలికిరి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయితీ యూపి పాఠశాలలో సోమవారం భారత మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి వేడుకలను పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవ ర్యాలీని విద్యార్థులతో పలు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ దేశానికి అందించిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ రెడ్డిరామ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో అందరూ ఐక్యతాభావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాముండేశ్వరయ్య, ప్రవీణ్‌కుమార్, విజయకుమార్, అంగన్‌వాడీ కార్యకర్త శాంతమ్మ, ఆశా కార్యకర్త మంజుల తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల ఆరా కోసం కిషోర్‌కుమార్‌రెడ్డి పల్లెబాట

కలికిరి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :



ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పల్లెబాట పట్టారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం కలికిరి పంచాయితీ చిన్నమానుపల్లెల్లో పల్లెబాట కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొంటున్నారు. సమస్యలపై ప్రజలనుంచి అర్జీలను స్వీకరిస్తూ వాటి పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. తమ గ్రామానికి వచ్చిన నాయకులు కిషోర్‌కుమార్‌రెడ్డి వస్తున్నారని సమాచారం తెలుసుకొన్న టిడిపి యువ నాయకులు బావాజి, సురేష్, సందీప్, కుమార్, విజయ్, గ్రామంలోని యువకులు, మహిళలు కిషోర్‌కుమార్‌రెడ్డికి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ప్రజల సమస్యలు తెలుసుకొని ఎదుర్కొంటున్న సమస్యలపై టిడిపి నాయకులు ప్రభుత్వంపై పోరాటాలకు సిద్దం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, నల్లారి చంద్రకుమార్‌రెడ్డి, రమేష్‌శెట్టి, మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్, నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధ్యక్షులు అగస్తీశ్వర్, మండల ఉపాధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, మాజీ జడ్పిటిసి రహంతుల్లా, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనూష కుటుంబానికి మహిళా కమిషన్ వచ్చి విచారణ జరపాలి - ఐద్వా సంఘం

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 31ప్రభాతవార్త:



ఐద్వా సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోరుమామిళ్ళలోని అంబేద్కర్ సర్కిల్‌లో కోడూరు మండలం మరాటిపల్లి గ్రామంలోని ఒక రైతుకూతురు అయిన అనూషను అత్యాచారం చేశారన్న ఘటనపై మానవహారం నిర్వహించారు. అనూష కుటుంబానికి న్యాయం జరగాలని అనూష కుటుంబంలో ఉద్యోగం కల్పించాలని, కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా కింద కల్పించాలని ఐద్వా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ గౌసియాబేగం, మండలాధ్యక్షులు వరలక్షుమ్మలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని, మహిళల పట్ల రాక్షసులుగా ప్రవర్తిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం మండల ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు బీబీ, లూర్దుమేరి, ఓబులమ్మ, మరియమ్మ, లక్షుమ్మ, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

వీరబల్లి, అక్టోబర్ 31ప్రభాతవార్త:



జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం 500ల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్డీకెఆర్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విఆర్డీఎస్ ఛైర్మెన్ సురేంద్రరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘురామయ్య మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం మొదలగు ఉద్యమాలలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీకెఆర్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, కళాశాల సిబ్బంది లక్ష్మణ్, రమణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాదేవి, బిటిపి రాష్ట్ర నాయకుడు పల్లం రామచంద్ర, విద్యార్థి నాయకుడు సుంకు రవీంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పు ఇచ్చే వరకు ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్లను నియమించవద్దు

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త:



అంగన్‌వాడీ సూపర్‌వైజర్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్లను సెంటర్లకు నియమించవద్దని గ్రేడ్-2 పరీక్షలు రాసిన సభ్యులు అంగన్‌వాడీ కార్యకర్తలు సోమవారం సీడీపీవో పద్మావతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబరు 18న గ్రేడ్-2సూపర్‌వైజర్ల మెరిట్ జాబితాలో ఎంపికైన మాకు న్యాయం జరిగేంత వరకు ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్లను నియమించవద్దని వారు కోరారు. పరీక్షల విషయంలో కొంత మంది వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లారని కర్నూలు జోన్ తప్ప మిగిలిన అన్ని జోన్లలో నియమితులను వారికి పోస్టింగ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరామని పోస్టు నియామకానికి తుది నిర్ణయం వచ్చేంత వరకు ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్ నియమించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌గా ఎంపికైన వారు భారతి, కవిత, శివకల, సుశీల, నాగరాని, పవన్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ 38వ వర్థంతి

మదనపల్లె, అక్టోబర్ 31 ప్రభాతవార్త :



పట్టణంలోని బెంగుళూరు బస్టాండులో ఇందిరాగాంధీ 38 వర్థంతిని సోమవారం ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఏపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎం.షాజహాన్‌బాషా, డిసిసి అధ్యక్షులు జి.గిరీష్‌కుమార్‌లు ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా పిసిసి ఉపాధ్యక్షులు షాజహాన్‌బాషా మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో షంషీర్, నాగూర్ వల్లి, ఇంతియాజ్, నజీర్‌బాషా, రెడ్డిబ్బూ, జబీవుల్లా, ఖాదర్‌బాషా, శంకర, సైద్‌బాషా, జయన్న, నూర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేతపై విధించిన 5శాతం జిఎస్‌టి ఎత్తివేయాలి

మదనపల్లె, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

చేనేత రంగంపై విధించిన 5శాతం జిఎస్‌టిని ఎత్తివేయాలని ఏపి చేనేత కార్మిక జిల్లా కమిటీ నీరుగుట్టవారిపల్లెలోని సచివాయాల్లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి శేషాద్రి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు హరిశర్మలు కలసి ఈ వినతిపత్రాన్ని సమర్పించారు. చేనేతకార్మికుల సమస్యలు దినం దినం పెరిగిపోతున్న విషయం తెలిసిందే వారి ఆదాయం రోజు రోజుకు తగ్గిపోయి జీవనంభారం అవుతోందన్నారు. చేనేత పరిశ్రపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5శాతం జిఎస్‌టిని ఎత్తివేయాలని, చేనేత కార్మికులకు 3సెంట్లు స్థలాన్ని కేటాయించి ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.6లక్షలు ఇవ్వాలని కోరారు. బ్యాంకుల్లో ముద్రణారుణాలు ఇప్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు రెడ్డెప్ప, వేమనారాయణ, సురేష్ పాల్గొన్నారు.

## జేఎన్‌టియులో ఏక్తాదివస్ ఉత్సవం

కలికిరి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :



కలికిరి జేఎన్‌టియు కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ, మాజీ ఉపప్రధాని సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ఏక్తాదివస్ ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి రంగువల్లులు వేశారు. ఈకార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ సుబాష్, వివిధ విభాగాధిపతులు, స్వచ్ఛంద కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాటర్‌షెడ్ నిధులవినియోగంపై సమీక్షా

పెద్దమండ్యం అక్టోబర్ 31 ప్రభాతవార్త



వాటర్‌షెడ్‌మౌళిక వసుతుల రూపకల్పనపై సోమవారం మండల అధ్యక్షులు పూర్ణచంద్రికారమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని పిఓరవీంద్రుడు అన్నారు. ఈ సందర్భంగా పెద్దమండ్యం, పాపేపల్లె, ఎన్‌వోపల్లె, కలిచెర్ల, గుర్రంవాండ్లపల్లె, కోటకాడపల్లె పంచాయితీలకు వాటర్‌షెడ్ మౌళికసదుపాయలనుకలెక్టర్‌గారి ఆదేశాలమేరకు నిధులను సచివాలయాలు, ఆర్బీకే కేంద్రాలకు సోలార్‌సిస్టంను ఏర్పాటుకు వినియోగించాలని తీర్మానించారు. గ్రామంలోని ఇతరత్రా వసుతుల కొరకు వినియోగించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వాటర్‌షెడ్ చేర్మెన్ ఖాదర్‌బేగ్, జడ్పీటీసి పీరమ్మ, సర్పంచులు, బాషా, కంటివిశ్వనాధ, విశ్వనాధ, తిరుపాలు, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి

వాల్మీకిపురం, అక్టోబర్ 31 :ప్రభాతవార్త



ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రిన్సిపాల్ గుణశేఖర్ మాట్లాడుతూ భారత తొలి ఉపప్రదాని, హోంమంత్రి. ఆయన స్వాతంత్ర్య సిద్ధించిన తరువాత ధైర్య సాహసాలను, పట్టుదలను సందర్భించి 565 సంస్థానాలను దేశంలో భాగంగా చేసి, దేశ ఐక్యతను ఎనలేని సేవ చేశారు. పటేల్ సంస్మరణార్థం భారత ప్రభుత్వం జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా ప్రకటించింది. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు ప్రభుచరణ, ఉపాధ్యాయులు మెహరున్నీసాభి, ప్రమీల, కల్పన, శిల్ప, అరుణారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## వారంలోపు ఎమ్మెల్సీ ఓటర్ల గుర్తింపు పూర్తి చేయండి

– తహసీల్దారు కళావతి

తంబళ్లపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా అధికారులు ఓటర్ల గుర్తింపు నవంబరు 7వ తేదీ లోపు పూర్తి చేయాలని తహసీల్దారు కళావతి ఆదేశించారు. సోమవారం ఆమె మండలంలోని డిసిగ్నేషన్ అధికారులు, బీఎల్‌ఓలు, అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరుగా నమోదు కావడానికి కచ్చితంగా నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. పట్టభద్రులు కచ్చితంగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు పరిశీలించి జెరాక్స్‌లు గెజిటెడ్ అధికారి సంతకంతో ఆధార్‌కార్డు, ఓటరు కార్డు, కలర్ ఫోటోలతో దరఖాస్తు చేసుకొని నమోదు చేయాలన్నారు. ఈ సమీక్షలో డిసిగ్నేషన్ అధికారులు, ఆర్ఐ రవి నాయక్, బీఎల్‌ఓలు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీ కోళ్ల పెంపకం మహిళలకు లాభదాయకం

- కోళ్ల పంపిణీ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త:

ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు సబ్సిడీ ద్వారా పంపిణీ చేస్తున్న కోళ్ల పెంపకం ఎంతో లాభసాటిగా ఉంటుందని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద వెలుగు సిబ్బందితో కలిసి డ్వాక్రా మహిళలకు సబ్సిడీ ద్వారా మంజూరైన కోళ్లను, దానాను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె మండలానికి 31 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. ఒక్కో యూనిట్‌కు 12 కోట్లు ఉంటాయని, సబ్సిడీ పోను రూ.4800 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తిగల డ్వాక్రా మహిళా సంఘాలు స్థానిక వెలుగు కార్యాలయంలో వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సంజీవరెడ్డి, రాజాబాబు, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వినోద్ కుమార్, ఏపీఎం నిరంజన్, వెలుగు సీసీలు, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యశాలకు ప్రహరీగోడ మంజూరు

రామసముద్రం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:



మండలంలోని పశువుల ఆసుపత్రికి ప్రహరీగోడ మంజూరు అయిందని పశువైద్యాధికారి దివ్య తెలిపారు. ప్రహరీగోడ, ప్రధాన మైన గేటు లేకపోవడంతో ప్రతి ఒక్కరూ ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేసుకునేవారన్నారు. దీంతో పశువులకు ఇబ్బంది కరంగా మారేదని తెలిపారు. మండల నాయకులు ప్రోత్సాహంతో ప్రహరీగోడ, గేటు మంజూరు చేశారు. కార్యక్రమంలో మండల కన్వనర్ భాస్కర్‌గౌడ్, ఎంపిపి కుసుమకుమారి, నందకుమార్, మండల నాయకులు, పశువైద్యాధికారి దివ్య, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఉక్కుమనిషి పటేల్ జయంతి

రామసముద్రం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:



ఘనంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని మండలంలో నిర్వహించారు. మండలంలోని ఉన్నతపాఠశాల విద్యార్థులు పటేల్ జయంతిని పురష్కరించుకొని ర్యాలీగా వెళ్ళి చెక్‌పోస్టు కూడలి నందు దేశభక్తిని చాటుకొన్నారు. ఈ సందర్భంగా జడ్పిహెచ్ఎస్ హెచ్‌ఎం గాయత్రి మాట్లాడుతూ సర్దార్ వల్లబాయ్ పటేల్ ఉపప్రధానిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి

ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె, అక్టోబర్ 31 ప్రభాతవార్త :



పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పన దిశగా చర్యలు చేపట్టాలని ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. మున్సిపల్ కౌన్సిల్‌హాలులో సోమవారం సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు పేర్కొన్నారు. వైస్ ఛైర్మెన్ జింకా వెంకలాచలపతి మాట్లాడుతూ బాహుదానదిలో పిచ్చిమొక్కలు, కలుపు విపరీతంగా పెరిగిపోయిందని తెలిపారు. వీటితో పాటు బుగ్గకాలువ పరివాహక ప్రాంత ప్రజలు ఇళ్ళ నుంచి మురికినీటిని కాలువల్లోకి నేరుగా వదిలేస్తుండడంతో సమస్య ఎదురవుతోందన్నారు. మరో కౌన్సిలర్ ముబీనా మాట్లాడుతూ వారపుసంతో చెత్త నిర్వహణ సక్రమంగా లేదని, ఎక్కడ పడితే అక్కడ వేయడం, సక్రమంగా తొలగించకపోవడంతో సమస్య తలెత్తుతోందన్నారు. కౌన్సిలర్ గిరిజా మాట్లాడుతూ వారులో పైప్‌లైన్ పగిలిపోయి మురుగునీరు కొళాయినీళ్ళల్లో కలుషితమై వస్తోందంటూ పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. ఈ సమావేశంలో కమీషనర్ ప్రమీళ, డిఈ శీరాషా, ఆర్‌ఓపల్లవి, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

## పీలేరు సర్వేయర్‌గా రామాంజులు బాధ్యతలు

పీలేరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :



నూతన సర్వేయర్గఆ రామాంజులు బాధ్యతలు సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా రామాంజులు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కలికిరి నుంచి పీలేరుకు బదిలీపై వచ్చినట్లు పేర్కొన్నారు. పీలేరు మండల పరిధిలోని సర్వేకు సంబధించిన సమస్యలను పరిష్కరించడంలో నిబంధనలు మేరకు విధులు నిర్వహిస్తానని తెలిపారు. ఏవైనా సమైస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు.

## ఘనంగా ఉక్కుమనిషి,జాతీయ్యఐక్యతా ఉత్సవాలు

పెద్దమండ్యం అక్టోబర్ 31 ప్రభాతవార్త



అనేక రాజులపరిపాలనలో ఉన్నసమస్థానాలను మనభారత యూనియన్‌లో చేరేలాచేయడంలో ముఖ్యపాత్రను పోషించిన మహనీయుడు ఉక్కుమనిషి బిరుదాంకితుడు మనసర్దార్ వల్లభాయ్ పటేల్‌అని కలిచెర్లసూనియర్ కళాశాలప్రిన్సిపాల్ అమరేంద్రకుమార్ అన్నారు. సోమవారం అక్టోర్31న పటేల్‌జన్మదినంను జాతీయ ఐక్యతాదినోత్సవంగా ఘనం గా నిర్వహించడం జరుగుతుందన్నారు. భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడంలో ఆయనచేసినకృషికి 2014లో భారత ప్రభుత్వం రాష్ట్రీయ్యఏకతాదివస్‌ను ప్రవేశపెట్టింది. ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలోఏకతా దివస్‌ను కలిచెర్ల ప్రభుత్వజూనియర్ కళాశాల విద్యార్థులచే రనఖఫర్ యూనిట్ మరియు జాతీయ్యఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞనుచేయించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాంఆపీసర్ వెంకటనరసయ్య, కళాశాల ఆద్యాపకులు రవీంద్ర, ముస్తఫా, శ్రీనివాసులు దావీద్, చిన్నా, వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో మహిళలు కార్తీక నోములు

వాల్మీకిపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా సోమవారం తొలివారం నోములను మహిళలు భక్తిశ్రద్దలతో నోచుకొన్నారు. ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కార్తీక మాసం సందర్భంగా అమ్మవారిని ఆలయం ప్రాంగణంలో విశేష అలంకరణలో అలంకరించారు. మహిళలకు స్థానిక ఆలయ అర్చకులు శీనా స్వామి కార్తీక మాసం మరియు గౌరి నోముల విశిష్టతను వివరించారు. భక్తి శ్రద్దలతో నోములను నోచుకొన్నారు. విశేష అలంకరణలో అమ్మవారిని దర్శించారు. అదే విధంగా పొలిమేరలలోని కార్యసిద్ధి ఆంజినేయస్వామి ఆలయంలో లింగోధ్భవ శివునికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## ఆరోగ్యశ్రీ పేషెంట్ల హౌస్ విజిట్ చేయాలి

బ్రహ్మంగారి మఠం, అక్టోబరు 31 ప్రభాతవార్త :



మండలంలోని పలుగురాళ్ళపల్లె రెండవ ప్రాథమిక వైద్య కేంద్రం పరిధిలో ఉన్న గొడ్లవీడు హెల్త్ క్లినిక్‌ను అడిషనల్ డిఎంహెచ్‌వో డా॥ ఖాదర్ వల్లి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా 104 వాహనాన్ని అడిషనల్ డిఎంహెచ్‌వో ఖాదర్ వల్లి పర్యవేక్షించారు. అనంతరం ఓపి, వైద్య పరీక్షలు, సరఫరా చేసే మందుల గురించి ఆరా తీశారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో పాల్గొనే వారి గురించి విచారించారు. సిబ్బందికి క్లీనిక్‌లోని వైద్య సలహాలు అందించారు. ఆరోగ్యశ్రీ క్రింద ఎవరైనా ఆపరేషన్ చేయించుకుని డిస్‌ఛార్జ్ అయిన పేషెంట్లను తప్పకుండా హౌస్ విజిట్ చేయాలని వైద్యులకు సూచించారు. డాక్టరు పేరు, మొబైల్ నెంబరు, ఎంఎల్‌హెచ్‌పి పేరు, మొబైల్ నెంబరు, హెల్త్ అసిస్టెంట్ పేర్లతో పాటు వారి మొబైల్ నెంబర్లను, ఆశా కార్యకర్త పేరు, మొబైల్ నెంబరును ఒక బోర్డు పై రాసి బయట కనపడేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలుగురాళ్ళపల్లె పిహెచ్‌సి వైద్యాధికారి చెన్నకేశవరావు, స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తవళం శివాలయంలో ఘనంగా కార్తీక సోమవారం

నిమ్మనపల్లె, అక్టోబర్ 31 ప్రభాతవార్త :

కార్తీకమాసం మొదటిసోమవారం సందర్భంగా నిమ్మనపల్లె మండలం తవళం పంచాయతీలో వెలిసిన శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. వేకువజామునే వందలమంది భక్తాదులు కుమారినదిలో స్నానాలు ఆచరించి పూజలు చేసుకొన్నారు. కొందరు భక్తాదులు కేథరీనాథ్‌వ్రతం భక్తిశ్రద్దలతో జరుపుకొన్నారు. ప్రధాన అర్చకులు శంకర్‌శాస్త్రీ వేదమంత్రాలు పటించి అన్నదానం నిర్వహించారు. తాత్కాళిక ఛైర్మెన్ గోపాల్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

## పీలేరు డి.టి.గా లోకేష్



పీలేరు, అక్టోబరు 31 ప్రభాతవార్తః

పీలేరు మండల డిటిగా లోకేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ డి.టిగా పని చేసి జయసింహ రాయచోటి కలెక్టరేట్‌కు బదిలీకావడంతో ఆయన స్థానంలో కలకడ డి.టిగా పనిచేస్తున్న లోకేష్ బదిలీ పై పీలేరు డిటిగా బాధ్యతలు సీ ్వకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారంకు కషిచేస్తారు.

## భక్తిశ్రద్దలతో కేదారేశ్వరస్వామి నోములు వ్రతం

పీలేరు, అక్టోబరు 31 ప్రభాతవార్తః



కార్తీక సోమవారంను పురస్కరించుకుని స్థానిక శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో నోములు నోచుకునే భక్తులు పెద్ద ఎత్తున శివాలయంలో నోముల వ్రతాన్ని నోచుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు కుమారస్వామి కేదారేశ్వరస్వామి కథ గౌరీదేవీవ్రతం చదివి వినిపించారు. అంతరం భక్తులునోముదారాలు కట్టుకుని పూజలు చేశారు. భక్తులకు తీర్థ పస్రాదాలు పంపిణీ చేశారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం

కేవి.పల్లె, అక్టోబరు 31 ప్రభాతవార్తః



మండలంలో సర్దార్‌వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా భారతీయ ఐక్యత దిఒత్సవంపై సోమవారం మండలంలోని అన్ని పాఠశాలలో ర్యాలీలు, మానవహారాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆదర్శ పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎంఈఓ రెడ్డిబాషా మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్రపోషించారని కొనియాడారు. దేశ ఐక్యత మన భద్రత భిన్నత్వంలో ఏకత్వం మా భారతదేశం, భారత మాతాకీ జై భారతదేశ ఉక్కు మనిషి పటేల్ అంటూ నినాదాలు చేశారు. చేయి చేయి కలిపి మానవహారంగా ఏర్పడి రాష్ట్రీయ ఏక్తా దివస్ పై ప్రతిజ్ఞచేశారు. ఈకార్యక్రమంలోఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలలో ఫాతిమా పాఠశాల విద్యార్థులు ఎంపిక

బద్వేలు రూరల్, అక్టోబరు 31 ప్రభాతవార్త :



నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలలో ఫాతిమా పాఠశాలకు చెందిన 27 మంది విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికై నియోజకవర్గ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ తెరెసా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో 100 మీటర్ల అండర్ 14 విభాగంలో వై యశ్వంత్ 800 మీటర్ల పరుగు పందెంలో అండర్ 17 లో మూడవ స్థానం సులేమాన్, కోకో బాలికల విభాగంలో అండర్ 14 మనస్వి సాయి, 14 విభాగంలో సన్ని అండర్ 17 బాలికల విభాగంలో మేఘన, బాలుర విభాగంలో హరిక్రిష్ణ, సుశాంత్, శ్రీను, కబడ్డీ విభాగంలో 14 యశ్వంత్, సుమంత్, వాలీబాల్ విభాగంలో ధనుష్, అనిల్, అజయ్, కార్తీక్, షాట్‌పుట్ విభాగంలో ఎస్.కె.నిహాల్, సుకుమార్, డిస్కస్ త్రో విభాగంలో కృపానిధి, లాంగ్ జంప్ విభాగంలో హరీష్, పోల్ వాల్ట్ విభాగంలో సల్మాన్, త్రివిక్రమ్, హరీష్, షాట్ పుట్ విభాగంలో అఖిల్, లోకేశ్, కబడ్డీ బాలికల విభాగంలో సింధు ప్రియ, శ్రీలేఖ, డిస్కస్ త్రో విభాగంలో సుకుమార్ విజయం సాధించి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని వివరిస్తూ ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాసులు, హైదర్, బాబు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం భక్తులతో కిటకిటలాడిన బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారి మఠం, అక్టోబరు 31 ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్య క్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలోని జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా మొదటి సోమవారం భక్తులు ఏర్పాటు చేసిన దీపాలతో కార్తీక దీపోత్సవం కన్నులవిందు చేసింది. భక్తులకు అసౌకర్యం కలగకుండా మఠం యాజమాన్యం మెరుగైన వసతులు కల్పించడంతో దేవస్థాన ప్రాంగణంలో మహిళలు భక్తి శ్రద్దలతో కార్తీక దీపాలను వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. నాలుగు వారాల పాటు నిర్వహించనున్న కార్తీక సోమవారాలలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

## నవభారత నిర్మాత సర్ధార్ వల్లభాయ్ పటేల్

బద్వేలు, అక్టోబరు 31 ప్రభాతవార్త :



"ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కోసం తన జీవితాన్ని ప్రతిక్షణాన్ని అంకితం చేసిన జాతీయవాది, నవ భారత నిర్మాత సర్ధార్ వల్లభాయ్ పటేల్ అని బిజివేముల డిగ్రీ,పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ కె.వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. జాతీయ సమైఖ్యత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ర్యాలీలో కళాశాల జాతీయ సేవా పథకం 1,2 యూనిట్ల సమన్వయకర్తలు డా॥ యం.దొరస్వామి నాయుడు, సి.హెచ్.ఈశ్వర య్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం

- బద్వేలు ఎంవిఐ శేఖర్‌రావు

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 31ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ పట్టణంలో బద్వేలు ఎంవిఐ శేఖర్‌రావు సోమవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా ఇన్సూరెన్స్, ఫిట్నెస్, లైసెన్స్ మొదలైనవి లేని స్కూల్ బస్సులకు జరిమాన విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ బస్సులకు సంబంధించి 32 నిబంధనలను పాటించాలన్నారు. బస్సు సీట్ల పరిమితి మించి విద్యార్థులు రవాణా చేయరాదని, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, లైసెన్స్ మొదలైనవి లేని వాహనాలను సీజ్ చేసి జరిమాన వేయడమే కాకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్క వ్యక్తి లైసెన్స్‌కు అప్లై చేసుకోవాలని ఆయన తెలియజేశారు. స్కూల్ బస్సు, లారీలు మొదలైన వాహనాలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బ్రహ్మంగారి దేవాలయంలో అన్నదానం

వీరబల్లి, అక్టోబర్ 31ప్రభాతవార్త:

మండల కేంద్రం సమీపంలో ఈడిగపల్లె దగ్గర వెలసిన వీరబ్రహ్మంగారి గుడి దగ్గర సోమవానం అన్నధానం కార్యక్రమాన్ని చేపట్టారు. వీరబల్లికు చెందిన దివంగత బట్టి వీరయ్య పేరు మీద అతని కుటుంబ సభ్యులు కలిసి కార్తీక మాసం పురస్కరించుకొని దేవుని సన్నిధిలో భక్తులు, ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని రాజంపేట నియోజకవర్గపు సీనియర్ డిటిపి నాయకులు రాజు విద్యా సంస్థల యజమాని జగన్‌మోహన్‌రాజు ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం నుండి సాయంకాలం వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వై. రెడ్డెప్పరెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భానుగోపాల్ రాజు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**– అడిషనల్ డిఎంహెచ్‌వో ఖాదర్ బాష**

**బద్వేలు అర్బన్, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో సోమవారం జిల్లా అడిషనల్ డిఎంహెచ్‌వో ఖాదర్ బాష ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు వైద్యం అందించే విషయంపై వైద్యాధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవని సూచించారు. అనంతరం వైద్యాధికారి జ్యోత్స్న స్వర్ణలతను వైద్య పరికరాలపై ఆరా తీశారు. టీబి, గర్భవతులు, లెప్రసి, బాలింతలు పలు విలుయాలపై చర్చించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్యతో పాటు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌ను పరిశీలించిన రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మెన్

**బ్రహ్మంగారి మఠం, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రైమరీ స్థాయి నుండి కళాశాల వరకు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మెన్ విజయ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ముడమాల అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి, వారికి అందించనున్న భోజనాలను పరిశీలించారు. తదనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని, వారికి అందించాల్సిన నాణ్యమైన భోజనం, పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని సంబంధిత కార్యకర్తలకు సూచించారు. వీరి వెంట ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, అంగన్వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

## శివాలయాలలో ప్రత్యేక పూజలు

**వేకువజామునే కార్తీక దీపాలు వెలిగించిన మహిళలు**

**బద్వేలు అర్బన్, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



కార్తీక మాసం తొలి సోమవారం హిందువులు అత్యంత పవిత్రంగా భావించే మాసం కావడంతో వేకువజాము నుండే శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ముఖ్యంగా పట్టణంలో పురాతనమైన రూపరాంపేట శివాలయంలో సోమవారం తెల్లవారుజాము నుండే పట్టణ, పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని ఆలయ ప్రాంగణంలో కార్తీ దీపాలు వెలిగించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే చెన్నంపల్లె వద్ద వెలసిన శివాలయం, పోరుమామిళ్ళ రోడ్‌లో నాగుల చెరువు కట్ట వద్ద ఉన్న శివాలయంతో పాటు పలు శివాలయాలలో తెల్లవారుజాము నుండే భక్తులు స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. రూపరాంపేట శివాలయంలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా శివ పార్వతులను దర్శించుకున్నారు. అదే విధంగా మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ మడకల రఘురామిరెడ్డి, కమిటీ మెంబర్ నాగరాజుతో పాటు పలువురు ఆలయ లాంచనాలతో స్వాగతం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువా, పూలమాలలతో సత్కరించారు. మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పురాణాలలో కార్తీక మాసానికి అత్యంత ప్రాముఖ్యత ఉందని, ఈ మాసంలో మహిళలు తెల్లవారుజాము నుండే కార్తీక దీపాలు వెలిగించి భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి కార్తీక సోమవారం భక్తులతో కిటకిటలాడిన పొలతల

**పెండ్లిమర్రి, అక్టోబరు 31, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం గంగనపల్లె పంచాయతీలో వెలసిన పొలతల క్షేత్రం కార్తిక మాసం సందర్భంగా సోమవారం భక్తులతో కిటకిటలాడింది. వేకువజామునే మహిళలు స్నానమాచరించి భక్తి శ్రద్ధలతో క్షేత్రానికి చేరుకొని క్షేత్రంలో కొలువైన శివపార్వతులకు పూజలు చేసి ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు. శివాలయం సమీపంలోని అక్కదేవతల ఆలయం వద్ద మహిళలు సంతానప్రాప్తి కోసం ఒరపడ్డారు. ఆలయం సమీపంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించినట్లు ఛైర్మన్ అంబటి రాజగోపాల్‌రెడ్డి, ఈవో మహేష్‌రెడ్డి తెలిపారు.

## విద్యార్థినిని చితకబాదిన హెడ్‌మాస్టర్‌పై విచారణ

**వేంపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త :**



వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వెన్నెల అనే విద్యార్థినిని హెడ్‌మాస్టర్ చితకబాదిన విషయమై సోమవారం ఆర్జేడీ వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటి డీఈవో వాల్మీకి నాగరాజు పాఠశాలకు వచ్చి విచారణ చేపట్టారు. విద్యార్థిని వెన్నెల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి విచారించారు. చెయ్యి నొప్పి తీవ్రంగా ఉండటంతో పాటు తమ కుమార్తెకు జ్వరం వచ్చిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మా వద్ద వైద్య ఖర్చులకు కూడా స్థోమత లేదని ఆయన ఎదుట వాపోయారు. మీరే మాకు న్యాయం చేయాలని మొరపెట్టుకున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని ఆయన తెలిపారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయా అన్న విషయమై ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వీరారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**వేంపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త :**




కేంద్ర ప్రభుత్వ యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దేశం కోసం తమ జీవితాలను అర్పించిన వారిని జ్ఞాపకం చేసుకుంటూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని సోమవారం వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ ఉర్దూ కళాశాల, ఇడుపులపాయ ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీలు, మానవహారంగా ఏర్పడి జాతీయ ఐక్యత కోసం నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మవారిశాలలో వైభవంగా శివ పార్వతులకు పాలాభిషేకం

**బద్వేలు అర్బన్, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



కార్తీక మాసం పురస్కరించుకొని మొదటి సోమవారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి అమ్మవారిశాలలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజాతో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గతంలో ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన వెండి శంభులు, వెండి పీఠమునకు సంబంధించి దాతల చేతుల మీదుగా శివ పార్వతులకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం శాశ్వత ఉభయదారులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు. వేద పండితులు బోయలకుంట్ల సుబ్బనరసయ్య స్వామి కార్తీక మాసంలో శివ పార్వతులకు అభిషేకం చేయడం వలన కలిగే శుభ పరిణామాల గురించి భక్తులకు వివరించారు. అనంతరం పలువురు భక్తులు వాసవీ మాతాను దర్శించుకొని శివ పార్వతులకు పాలాభిషేకం చేసి కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరి సగళా సురేష్ బాబు, కమిటీ సభ్యులు మదళ్ళపల్లె సత్యం, పబ్బతి సత్యనారాయణ, వల్లంకొండు కిషోర్, మాలేపాటి సురేష్ బాబు, జూటూరు రవి కుమార్, యల్లనూరు వెంకటరమణ, కోటా మధు, మెంటా నాగేశ్వరరావు, చాటకొండు వెంకటసుబ్బయ్య, సముద్రాల పుల్లయ్య, శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య, బెస్తవేముల శ్రీనివాసులుతో పాటు పలువురు కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఓట్లు నమోదు చేసుకోవాలి

**– సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మెన్**

**బద్వేలు అర్బన్, అక్టోబరు 31 ప్రభాతవార్త :**



రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందకు గ్రాడ్యుయేట్లు ఓట్లు నమోదు చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మెన్ పులి సునీల్ కుమార్ అన్నారు. సోమవారం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మెన్ పులి సునీల్ కుమార్ మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. బద్వేలు మున్సిపాలిటీ, మండలం, గోపవరం మండల స్థాయి నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఓటు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు సింగసాని శివయ్య, యద్దారెడ్డి, గానుగపెంట రమేష్ బాబు, ఓబుల్ రెడ్డి, అంబవరం వెంకటేశ్వరరెడ్డి, సరిటాల మౌలాలి, పుట్టాయపల్లె సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, చెవుల వెంకటేశ్వర్లు, పంగా చెన్నకృష్ణారెడ్డి, బిజ్జం రమణ ఉమ్మర్, పూనిపర్తి అనిల్ కుమార్ రాజుతో పాటు పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## శ్రీపార్వతీ సమేత అగస్తేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి

**కమలాపురం, అక్టోబరు 31, ప్రభాతవార్త:**



కమలాపురం నియోజకవర్గం చదిపిరాళ్ల గ్రామంలో వెలసిన ప్రముఖ శివాలయంలో శ్రీ పార్వతి సమేత అగస్తేశ్వర స్వామి వారిని కార్తీక సోమవారం సందర్భంగా ఉదయం ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, ఆయన సతీమణితో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఉదయం నాగిరెడ్డివారి ధర్మపత్ని రమాదేవి, మధ్యాహ్నం కీ.శే.కె.వెంకట సుబ్బారెడ్డి ధర్మపత్ని నాగ సుబ్బమ్మ, రాత్రికి నెల్లూరు వెంకట సుబ్బయ్య వారి ధర్మపత్ని వెంకట సుబ్బమ్మ భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు భారీగా కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు ఉదయం నుంచి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## సుగుమంచుపల్లె గ్రామాన్ని పూర్తిగా ముంపులోకి తీసుకోవాలి

**కొండాపురం, అక్టోబరు 31, ప్రభాతవార్త :**



కొండాపురం మండలంలోని కె.సుగుమంచిపల్లె గ్రామాన్ని పూర్తిగా ముంపులోకి తీసుకోవాలని సుగుమంచిపల్లె గ్రామస్థులు సోమవారం కలెక్టరు విజయ్‌రామరాజుకు వినతి పత్రం అందించారు. గ్రామస్థులు గండికోట ప్రాజెక్టు కింద మా గ్రామాన్ని 30 నుంచి 40శాతం వరకు ముంపులోకి తీసుకుని పరిహారం చెల్లించారని ఆయనకు తెలియజేశారు. అలాగే ముంపులోకి తీసుకున్న వారికి పునరావాసం కింద ప్యాకేజీ ఇచ్చారని చెప్పారు. మిగతా గ్రామాన్ని ముంపులోకి తీసుకుని మాకు కూడా పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని కలెక్టరుకు తెలిపారు. మా గ్రామం 30 నుంచి 40శాతం మునిగిపోతే మిగతా వారంతా ఏం చేయాలని, మా గ్రామాన్ని ముంపు కింద తీసుకుని పరిహారం చెల్లించాలన్నారు.

## నిజం చెప్పిన ప్రశాంత్ కిషోర్

**వేంపల్లె, అక్టోబరు 31, ప్రభాతవార్త :**

ఏపీలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదవీకాంక్ష తీర్చడానికి సాయం చేసి తప్పు చేశామని, దీనికి బదులు కాంగ్రెస్ పునరుజ్జీవనానికి కృషి చేసి ఉంటే బాగుండేదని ఎన్నికల వ్యూహకర్త, ఐప్యాక్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్ చెప్పడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి పదవీ వ్యామోహపరుడని ప్రశాంత్ కిషోర్ సుస్పష్టంగా చెప్పడం గమనార్హం అన్నారు.

## అంగన్వాడీ వ్యవస్థలో తప్పులు జరిగితే కఠిన చర్యలు తప్పవు

**– రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి**

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 31ప్రభాతవార్త:**



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ సెంటర్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ విజయప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పోరుమామిళ్ళలోని స్త్రీ శక్తి భవన్‌లో మూడు మండలాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు చేస్తున్నానని అక్కడ ఉన్న లోటుపాట్లను గ్రహించి చిన్న చిన్న తప్పులు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని వారికి సూచించామన్నారు. పెద్ద తప్పులు చేస్తే మాత్రం క్షమించే ప్రసక్తే లేదన్నారు. తన సొంత నియోజకవర్గమైన బద్వేలు ప్రాంతంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లరు రాష్ట్రానికి ఆదర్శంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అందరికీ ఈ సమావేశం ద్వారా తగిన సూచనలు ఇస్తున్నామన్నారు. అంగన్వాడీ సెంటర్లకు సరఫరా చేసే బియ్యాన్ని ఆటోల ద్వారా వారి సెంటర్లకు చేరవేయడానికి ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అనుమతితో అమలు పరుస్తున్నామన్నారు. అలాగే పిల్లలకు బలమైన ఆహారం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా రేషన్ డీలర్‌ల నూతన కార్యవర్గం ఎంపిక

**–జిల్లా అధ్యక్షులుగా చుండు సుధీర్**

**రాయచోటి టౌన్/రాజంపేట అర్బన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



రాయచోటి పట్టణంలోని ప్రీతం ఫంక్షన్ హాల్ నందు సోమవారం అన్నమయవ్య జిల్లా రేషన్ డీలర్‌ల సంఘం నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం డీలర్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వండాడి వెంకట్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ మనోహర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అన్నమయ్య జిల్లా రేషన్ డీలర్‌ల సంఘం నూతన అధ్యక్షునిగా రాజంపేటకు చెందిన చుండు సుధీర్, ప్రధాన కార్యదర్శిగా మౌలాలిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వండాడి వెంకట్రావు మాట్లాడుతూ రేషన్ డీలర్‌లు అందరు ఐకమత్యంతో కలిసికట్టుగా ఉండటం వలన మనకు కావలసిన హక్కులను సాధించుకోవచ్చన్నారు. మిగతా ఉద్యోగులలాగే మనకు కూడా జీతాలు వచ్చే విధంగా మనం సాధించుకోవాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు సుధీర్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. తనకు ఈ పదవి ఇవ్వడం పట్ల తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా డీలర్‌లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బీసి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు శివప్రసాద్‌నాయుడు (గుట్టబాబు), సర్పంచ్ నాగార్జునాచారి, మాజీ సర్పంచ్ రవి నాయుడు, నాగభూషణం నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, సుబ్బయ్య నాయుడు, చంద్రబాబు, సంతోష్, వెంకట్రామ, ప్రసాద్, సుధాకర్, రమణయ్య, జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్‌లు పాల్గొన్నారు.

## అరవీడు శివాలయంలో ఘనంగా కార్తీక మాస పూజలు

**గాలివీడు.అక్టోబర్ 31 ప్రభాతవార్త**



మండలంలోని అరవీడు కుశావతి నదీ తీరాన వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి, గణేష్ శి సుబ్రమణ్యం, నాగుల సహిత దేవాలయంలో కార్తీక మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. శివునికి ప్రీతికరమైన కార్తీక సోమవారం సందర్భంగా స్వామికి ప్రత్యేక మహాకాల రుద్రాభిషేకం నిర్వహించారు. ఏకబిల్వ చెట్టును పూజించి, దేవాలయ ఆవరణంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు వేద పండితులు నాగఫణి, కిషోర్ శర్మ తెలిపారు. పూజల్లో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏక్తా దివస్ ర్యాలీ

**రామాపురం.అక్టోబర్ 31 ప్రభాతవార్త**

భారతదేశం మొదటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా సోమవారం పోలీస్‌లు ఆద్వర్యంలో మండల కేంద్రంలో ఏక్తా దివస్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్కూల్ నుంచి విద్యార్థులు ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా మూడు రోడ్లు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఔన్నత్యానికి ఏకత్వంలో బిన్నత్వం కోసం చేసిన కృషిని పలువురు వ్యక్తులు విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శివశంకర్‌రాజు, రమేష్ వెంకటేశ్వర స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**సంబేపల్లె.అక్టోబర్ 31 ప్రభాతవార్త**



భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఎస్సై ఎస్ఎండి షరీఫ్, ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలిప్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐఖ్యత దినోత్సవం సందర్భంగా సంబేపల్లెలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఎస్ఐ ఎస్ఎండి షరీఫ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ భారతదేశం యొక్క స్వాతంత్ర్యం పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం అనంతరం సామ, దాన, బేద, దండోపాయాలతో 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పాఠశాల నుంచి జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. రహదారిపై మానవహారంగా ఏర్పడి రాష్ట్రీయ ఏక్తా దివస్ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా పటేల్ జయంతి ఉత్సవాలు

**రాయచోటి.అక్టోబర్ 31 ప్రభాతవార్త**



రాయచోటి పట్టణం మాసాపేటలోని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఉక్కుమనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.యం.సుధాకర్ రెడ్డి, డా.బయ్యారెడ్డి, పిరమిడ్స్ సొసైటీ సెక్రటరీ జంగమయ్య, గ్రాండ్ మాస్టర్ ఓబయ్యలు వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బయ్యారెడ్డి మాట్లాడుతూ దేశంలోని సుమారు 560 సంస్థానాలను విలీనం చేసిన ఘనత పటేల్‌కు దక్కుతుందన్నారు. డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ సమగ్రత అంతర్గత భద్రతను కాపాడటానికి ప్రతి ఒక్కరు సహ కరించాలని కోరారు. భారతదేశం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతీయులందరు ఒక్కటే అనే భావన సంస్థానాల విలీనం వలన సాధ్యమయిందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ ఏకీకరణ స్ఫూర్తిని కలిగించడానికి జాతీయ సమైఖ్యతా ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు.కార్యక్రమంలో కళాశాల ప్రన్సిపల్ డా.వి.బాలాజి, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అద్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకట్రామరాజు భౌతికాయానికి నివాళులర్పించిన మండిపల్లి

**రాయచోటి.అక్టోబర్ 31 ప్రభాతవార్త**



రాయచోటి పట్టణం శిబ్యాల పంచాయతీ నారవపల్లెలో సోమవారం అనారోగ్యంతో మరణించిన వెంకట్రామరాజు భౌతిక కాయానికి రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి సందర్శించి భౌతికకాయానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. ఆయన ఆరోగ్యం, మరణానికి గల కారణాలు వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వీరి కుటుంబానికి తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈయన వెంట తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్త పరీక్షల సేవలను సద్వినియోగం చేసుకోండి

**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 31 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలో అపోలో రక్త పరీక్షల సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైల్వేకోడూరు మానవహక్కుల పరిరక్షణ డైరెక్టర్ ఈ సుబ్బారావు అన్నారు. సోమవారం స్థానిక ఆంధ్రాబ్యాంకు సమీపంలో రాజ్‌కుమార్, రాము ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారని వారు తెలిపారు. ఇంతవరకు అపోలో రక్త పరీక్షల సేవలను ఏర్పాటు చేయలేదని ప్రతిఒక్కరు ఈ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సుబ్బారావును, ఉపసర్పంచ్ తోట శివసాయిని గజమాలతో సన్మానించారు.

## సర్దార్ వల్లబాయ్‌పటేల్ దేశానికి స్ఫూర్తి ప్రధాత

**సిఐ విశ్వనాథ్‌రెడ్డి, తోట శివసాయిలు**

**రైల్వేకోడూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త**



దేశ చరిత్రలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ స్ఫూర్తి ప్రధాత అని రైల్వేకోడూరు సిఐ ఎస్ విశ్వనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం రైల్వేకోడూరు పట్టణంలో టుకె రన్ కార్యక్రమాన్ని ఉద్యాన కళాశాల విద్యార్థులు విక్టరీ పాఠశాల విద్యార్థులతో సిఐ విశ్వనాథ్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్‌పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పకడ్బంధీగా నిర్వహించిన టుకె రన్ విద్యార్థులను జాగ్రత్త పటిమలతో విజయవంతంగా రాజు కన్వెన్షన్ హాలు వరకు నిర్వహించామని, దేశ చరిత్రలో వల్లభాయ్‌పటేల్ ప్రజలకు సూచించిన స్ఫూర్తిని పాల్గొన్న ప్రతిఒక్కరు మదిలో ఉంచుకోవాలని వారు కోరారు. అదేవిధంగా మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎన్నికైన విద్యార్థులకు బహుమతులను విశ్వనాథ్‌రెడ్డికి తోట శివసాయి, విక్టరీ పాఠశాల అధినేత నరసింహారెడ్డిలు అందజేశారు.

## మున్సిపల్ కంపోస్టుయార్డు నుంచి సిమెంట్ ఫ్యాక్టరీకి ప్లాస్టిక్ చెత్త తరలింపు

**రాజంపేట అర్బన్, అక్టోబరు 31 ప్రభాతవార్త**



సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రాజంపేట మున్సిపాలిటి నుంచి యర్రగుంట్లలోని జువారి సిమెంట్ కంపెనీకి 2.50 టన్నుల ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్‌ను సోమవారం తరలించారు. ఈ మేరకు వాహనాలకు మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపాలిటి పరిధిలో ప్లాస్టిక్‌ను నిషేదిస్తూ తీర్మానించిన నేపథ్యంలో చెత్తను మూడు రకాలుగా వేరు చేసి తరలిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ పేర్కొన్నారు. జువారి సిమెంట్ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు చెత్తను తరలిస్తున్నామన్నారు. డంపింగ్‌యార్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఎన్‌జిటి ఆదేశాల మేరకు మున్సిపాలిటి పరిధిలో ప్లాస్టిక్ లేకుండా దశలవారిగా చర్యలు తీసుకొంటామని మున్సిపల్ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవికుమార్, డిఇ టి.ఈశ్వర్‌రెడ్డి, ఎఇ జి.మల్లేష్‌లు, శానిటరి ఇన్‌స్పెక్టర్ పి.శంకర్, మున్సిపల్ కౌన్సిలర్‌లు న్యామతుల్లా, శనిశెట్టి నవీన్‌కుమార్, కృష్ణారావు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

**రాజంపేట అర్బన్, అక్టోబరు 31 ప్రభాతవార్త**



సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని సోమవారం రాజంపేటలో జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అన్నమాచార్య విద్యా సంస్థలు, బిజెపి కార్యాలయంలో వల్లభాయ్‌పటేల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో ఎన్‌సిసి విద్యార్థులు ఐక్యతార్యాలీలో పాల్గొన్నారు. అలాగే డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి, రాజంపేట అర్బన్, రూరల్ సిఐలు నరసింహరాజు, పుల్లయ్యతో పాటు ఎన్‌సిసి విద్యార్థులు యూనిటిరన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కోఆర్డినేటర్ మేజర్ విజయభాస్కర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్.రాజమోహన్‌రెడ్డి, అధ్యాపకులు శివరామక్రిష్ణ, పార్వతి, మన్నూరు ఎస్ఐ భత్సవత్సలం తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

**చిట్వేలి, అక్టోబరు 31 ప్రభాతవార్త**



కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా చిట్వేలి మండల పరిధిలోని శైవ క్షేత్రాలు భక్తుల శివనామస్మరణతో మారు మ్రోగాయి. చిట్లేలిలో శివకంచిగా పిలవబడే శివాలయంలో ఆలయ అర్చకులు సురేంద్రశర్మ, నాగపవన్‌లు సోమేశ్వరస్వామి వారికి ఉదయం మహన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి, మంత్రపుష్పం గావించారు. అమ్మవారికి ఉలెన్‌తో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన నిర్వహించారు. వేకువజాము నుంచే పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. వచ్చిన భక్తులందరికి ఆలయ కమిటి సభ్యులు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో వెలసి ఉన్న శివాలయాల్లో వేకువజామునే మహిళలు మారేడు దళాలతో పూజలను నిర్వహించి, కార్తీక మాసపు ప్రత్యేక దీపాలను వెలిగించి తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. మండల పరిధిలో కర్కాటేశ్వరుని రూపంలో భక్తులకు దరన్శనమిచ్చే గుండాలకోనకు పెద్దఎత్తున భక్తులు తరలివెళ్లారు.

## గుండాలకోన రోడ్డును ప్రారంభించిన కొరముట్ల

**చిట్వేలి, అక్టోబరు 31 ప్రభాతవార్త**



చిట్వేలి మండల పరిధిలోని కర్కాటేశ్వరుని రూపంలో భక్తులకు దర్శనమిస్తూ ప్రముఖ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న గుండాల కోనకు పెద్దూరు మీదుగా ఏర్పాటు చేసిన మెటల్‌రోడ్డును సోమవారం ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డితో కలిసి ప్రారంభించారు. భక్తుల కోరిక మేరకు ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల చొరవతో ఆలయ కమిటి సభ్యులు, భక్తుల సహాయంతో నిర్మించిన ఈ రహదారి ప్రారంభించిన కొరముట్ల మాట్లాడుతూ ఎన్ని దశాబ్దాల నుంచి భక్తులు ఇబ్బంది నేటితో తీరిందని అన్నారు. తదుపరి కార్తీకమాస మొదటి సోమవారం సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులతో కలిసి ఆలయ విశిష్టతను వారితో ముచ్చటిస్తూ కలిసి నడుస్తూ గుండాల కోనకు చేరుకోగా ఆలయ కమిటీ పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. స్వామివారికి కొరముట్ల ప్రత్యేక పూజలను నిర్వహించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డి, ఎంపిపి చంద్ర, ధ్వజారెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, లక్ష్మీకర్, ఎం.చిన్నారాయల్, నాగిరెడ్డి, రెడ్డయ్య, రాముడు, నాగేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

**నందలూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త**



నందలూరు మండల పోలీసు స్టేషన్ నుంచి అరవపల్లెలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానం వరకు జాతీయ సమైక్యత ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎస్ఐ మైనుద్దీన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ర్యాలీని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు, స్వర్ణాంధ్రమదర్‌ల్యాండ్ విక్టరి స్కౌట్‌గ్రూపు సభ్యులు పెద్ద సంఖ్యలో నిర్వహించారు. ఎస్ఐ మైనుద్దీన్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత సమగ్రతను ఏకం చేసిన ఉక్కుమనిషి సర్దార్‌వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని ఈ ర్యాలీని నిర్వహించామని, ఐక్యత భావాన్ని పెంపొందించేవిధంగా ఉక్కుమనిషి బ్రిటీష్‌వారితో ఎదుర్కొన్న తీరును ఐకమత్యంతో సాధించలేనిది ఏదీ లేదని, వన్ ఇండియా, వన్ నేషన్ అనే నినాదంతో ముందుకు పోవాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ఎఎస్ఐ శంకర్‌నాయక్, హెడ్ కానిస్టేబుల్ పరమేశం, పోలీసు సిబ్బంది, స్కౌట్‌గ్రూపు అధ్యక్షులు వేపగుంట స్రామాజ్, స్కౌట్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.